




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 76 | కర్నూలు | బుధవారం 09 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# చంద్రబాబు తాజా ప్రతిపాదనకు మోదీ ఆమోదం

## - ముహూర్తం ఫిక్స్..!!



(శ్రీచక్ర) ఏపీలో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తున్నారు. అమరావతి - పోలవరం కేంద్రం గా కేంద్రం - ఏపీ ప్రభుత్వం వరుస నిర్ణయాలు తీసుకుంటున్నాయి. గతం కంటే భిన్నంగా కేంద్రం ఇప్పటికే అమరావతితో పాటుగా పోలవరం కు నిధులు మంజూరు చేసింది. ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతికి తొలి దశ నిధులు విడుదలయ్యాయి. ఇదే సమయంలో అమరావతి కేంద్రంగా చంద్రబాబు ప్రతిపాదనకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపారు. కీలక నిర్ణయం కూటమి ప్రభుత్వం కొత్త రాజధాని అమరావతి విషయంలో వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తోంది. ఇప్పటి వరకు ఆర్థిక వనరుల సమీకరణ పైన ఫోకస్ చేసిన కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు నిర్మాణాల పైన కసరత్తు చేస్తోంది. పలు నిర్మాణాలకు టెండర్లు ఖరారు చేసింది. ఇక, కీలకమైన ఐకానిక్ టవర్స్ టెండర్లు పిలిచేందుకు సిద్దమైంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతికి ప్రధాని అమరావతి పనుల రీ లాంఛ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఇదే అంశం పైన ఢిల్లీ పర్యటనలో చర్చించారు. ఈ వారంలో ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు.. ప్రధానితో భేటీ అయి అమరావతికి ఆహ్వానించనున్నారు. అమరావతి పనుల ప్రారంభ ఘట్టం అట్టహాసంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. నవనగరాల నిర్మా ణం లో భాగంగా ప్రధాని తో ఆ సిటీలకు శంకుస్థాపన చేయించనుంది. ముహూర్తం ఫిక్స్ ఈ నెలలోనే 23 లేదా 24 తేదీల్లో ప్రధాని అమరావతికి వచ్చే అవకాశం ఉందని. ఇక, టెండర్లు పూర్తయిన వాటి నిర్మాణాలకు షెడ్యూల్ ఖరారు చేస్తోంది. ఐకానిక్ భవనాల కోసం అమరావతి పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇంకా మిగిలి ఉన్న ముఖ్యమైన పనులకు టెండర్లు పిలిచే పనిలో సీఆర్?డీఏ అధికారు లు కసరత్తు చేస్తున్నారు. అమరావతి ప్రభుత్వ సముదాయంలోనే అత్యంత కీలకమైన ఐకానిక్ టవర్లకు వచ్చే వారం టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. ఐదు టవర్ల నిర్మాణానికి ప్రస్తుత ధరల మేరకు రూ. 4,687 కోట్ల వ్యయానికి ప్రభుత్వం పాలనావరంగా ఆమోదించింది. గతంలో లాగే ఈసారి కూడా మూడు ప్యాకేజీలుగా టెండర్లు ఖరారు చేస్తున్నారు. జేఏడీ టవర్ బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా 47 అంతస్తులు కాగా, మిగిలిన 4 హెచ్ఓడీ టవర్లు 39 అంతస్తులుగా డిజైన్ చేశారు.

# రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన

## కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ

## మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం



అరకు,ఏప్రిల్8(శ్రీచక్ర) : కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. దుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్ల అభివృద్ధికి పవన్ చొరవతో అడుగులు పడుతున్నాయి. కాగా ఈ పర్యటనలో వాలంటీ-ర్లు పవన్ కళ్యాణ్ ను కలిశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఏ విభాగం కిందకు వస్తారో.. జీతాలు ఎలా ఇచ్చారో చెప్పకుండానే వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని వంచించిందని చెప్పారు. వాలెంటీర్ అనే పదానికి అర్థం ఏంటో కూడా తెలియదు.. ఆ విధంగా గత ప్రభుత్వం మోసం చేసింది.. అనేక సార్లు వాంటర్లపై చర్చించాం.. మరోసారి కేబినెట్ దృష్టికి తీసుకుని వెళతాను.. వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.. కానీ వాలంటీర్లు ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు.. వాలంటీ-ర్లకు సంబంధించి ఏ పేపర్ వర్క్ ప్రభుత్వం దగ్గర లేదు.. అసలు వాలంటీ-ర్ వ్యవస్థ ఉన్నట్లు- అధికారికంగా దాఖలాలే లేవు.. ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి వాలంటీర్లను మభ్యపెట్టారని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

## జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు

## మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి

## పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు

## కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం

అహ్మదాబాద్,ఏప్రిల్8((శ్రీచక్ర) : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి



తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు.

మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి

## సిఎం చంద్రబాబు సహా ప్రముఖుల సందేశం

అమరావతి,ఏప్రిల్8(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లు స్పందించారు. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ఆందోళన కలిగించిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాబు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు- పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు.

మార్క్ శంకర్ గాయపడడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కెటిఆర్ తన ట్విట్టర్ పేర్కొన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని బండి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు పేర్కొన్నారు.

# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

## బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు

## ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

## అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు




హైదరాబాద్,ఏప్రిల్9(శ్రీచక్ర) : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది.

## సంపాదకీయం

### ఆవిరవుతున్న కుబేరుల సంపద

ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ దేశంలో అన్ని రంగాలపై క్రమంగా పడుతోంది. స్టాక్ మార్కెట్ నేల చూపుల విషయం కాసేపు పక్కనబెడదాం. రేపటి రోజుల ఇంకా ఎలాంటి టారిఫ్ విధిస్తారోనన్న భయం బిజినెస్‌మేన్లను వెంటాడుతోంది .అమెరికా– చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి, స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది. దీనివల్ల పెట్టుబడిదారులు రూ.20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ.31 లక్షల కోట్లు నష్టపోయారు.గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చైనా వస్తువులపై ట్రంప్ 34 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించారు. అమెరికాకు ప్రతిస్పందిస్తూ, చైనా కూడా అమెరికన్ వస్తువులపై అదే రేటుతో సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ సుంకాల యుద్ధ వాతావరణంలో హాంకాంగ్, షాంఘై స్టాక్ మార్కెట్లు క్షీణతను చూశాయి.. చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రంప్ దెబ్బకు ఒక్కరోజులో నలుగురు భారతీయుల కుబేరుల సంపద 10.3 బిలియన్ డాలర్లు క్షీణించింది. ఈ విషయాన్ని ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ వెల్లడించింది.భారతీయుల సంపన్నుల జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో ఉన్నారు ప్రముఖ వ్యాపారవేత్తలు. వారిలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, సావిత్రి జిందాల్ ఫ్యామిలీ, శివ్ నాడార్. సోమవారం స్టాక్ మార్కెట్ కుప్పకూలాయి. దాని దెబ్బకు ఆయా వ్యాపారవేత్తల సంపద ఒక్క రోజు భారీగా తగ్గింది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ స్వయంగా వెల్లడించింది. దాదాపు 10.3 బిలియన్ డాలర్లు సంపద క్షీణించినట్లు వెల్లడించింది.దేశంలో అత్యంత ధనికుడు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. ఆయన సంపద విలువ ఒక్కరోజు 3.6 బిలియన్ డాలర్లు తగ్గిపోయింది. ప్రస్తుతం ఆయన సంపద 87.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది.ఇక అదానీ గ్రూప్‌ను నడుపుతున్న గౌతమ్ అదానీ సంపదలో 3 బిలియన్ల డాలర్ల తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ఆయన నికర విలువ ఇప్పుడు 57.3 బిలియన్ల డాలర్లకు చేరింది.జిందాల్ గ్రూప్ యజమానులైన సావిత్రి జిందాల్ ఫ్యామిలీ 2.2 బిలియన్ల డాలర్లను కోల్పోయింది. ప్రస్తుతం వారి సంపద 33.9 బిలియన్ల పడిపోయింది. ప్రపంచ ధనవంతుల జాబితాలో 45వ స్థానంలో ఉన్నారు ఆమె. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు శివ్ నాడార్ ఈ జాబితాలోకి చేరిపోయారు. సోమవారం ఒక్కరోజు ఆయన సంపద 1.5 బిలియన్ డాలర్లు నష్టాన్ని చవిచూసింది. దీంతో ఆయన సంపద విలువ ప్రస్తుతానికి 30.9 బిలయన్ల డాలర్లుగా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. దీంతో వ్యాపారవేత్తల సంపద ఆవిరైపోయింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో మాంద్యం భయాల కారణంగా పెట్టుబడిదారులు ఆలోచనలోపడ్డారు. సోమవారం రోజు బీఎస్ఈ సెన్సెక్స్ 2,200 పాయింట్లు పడిపోయింది. అటు నిఫ్టీ కూడా 700 పాయింట్లు పైగానే కోల్పోయింది. సెన్సెక్స్ బోర్డులో మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో అన్ని సూచీలకు సెగ తగిలింది.ప్రపంచ కుబేరుల పరిస్థితికి వద్దాం. 2025లో వారెన్ బఫెట్ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలాన్ మస్క్ సంపద 130 బిలియన్ డాలర్లు తగ్గి 302 బిలియన్ డాలర్లకు పడిపోయింది. జెఫ్ బెజోస్ సంపద 45.2 బిలియన్ డాలర్లు తగ్గి 193 బిలియన డాలర్లకు చేరుకుంది.మార్క్ జూకర్ బర్గ్ సంపద 28.1 బిలియన్ డాలర్లు తగ్గి 179 బిలియన్ డాలర్లు చేరింది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 18.6 బిలియన్లు తగ్గి 158 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బిల్ గేట్స్ సంపద సైతం 3.38 బిలియన్ డాలర్లు క్షీణించింది. 155 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ తెలిపింది.

# వైసీపీలో రెడ్డి - నాన్ రెడ్డి వార్

విజయవాడ, ఏప్రిల్ 8(శ్రీచక్ర) ,జగన్ ఎక్కడ మాట్లాడినా అతను నోట్లోంచి వచ్చే మాట నా ఎస్సీలు? నా బీసీలు. ఈ నా ఎస్సీలు నా బీసీలు డైలాగే మొన్నటి ఎన్నికల్లో జగన్ కొంపముంచింది. వైసీపీలో పేరుకి ఎస్సీలు, బీసీలు నామస్మరణ చేస్తారే తప్ప?. నడిపించేదంతా రెడ్లే. ఎవరు అవునన్నా కాదన్నా వైసీపీ రెడ్ల పార్టీయే. ఈ మాట బయట జనం మాట్లాడుకునేదే కాదు పార్టీలో కూడా అందరూ ఇదే మాట్లాడుకుంటూ ఉంటారు. ఇప్పుడు వైసీపీలో రెడ్డి నాన్ రెడ్డి వార్ రోజు రోజుకి ముదురుతోంది. పార్టీలో రెడ్లకు ప్రాధాన్యం తగ్గించకపోతే భవిష్యత్తు కష్టమవుతుందని ఓపెన్ గానే మిగిలిన కులాల వాళ్లు మాట్లాడేసుకుంటున్నారు. 2019?. 24 మధ్య జగన్ పాలన అంతా రెడ్డి రాజ్యమే నడిచింది. ఓటమి తర్వాత పార్టీలో మిగిలిన కులాలు ఓపెన్ గానే రెడ్డి వ్యతిరేక స్వరం వినిపిస్తున్నాయి.ఏపీ రాజకీయాలను రెండు అగ్రకులాలు శాసిస్తున్నాఅనేది జగమెరిగిన సత్యం. వైసీపీ అంటే రెడ్ల పార్టీ. టిడిపి అంటే కమ్మ వాళ్ల పార్టీ. దీనిలో మరో వాదనే లేదు. 2009లో పి అర్ పి?..2014లో జనసేన వచ్చినప్పుడు మాత్రమే కాపులకు కూడా ఒక పార్టీ ఉంది అని జనం మాట్లాడుకున్నారూ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాపులు పవన్ కళ్యాణ్ కోసం పూర్తిగా జనసేనతో నిలబడ్డారు. పవన్ కళ్యాణ్ కోసమే మూకుమ్మడిగా టిడిపికి కూడా ఓటు వేశారు. మనం ఎన్ని కబుర్లు చెప్పుకున్న ఏపీ రాజకీయాల్ని కమ్మ, రెడ్డి కులాలే ఈరోజుకి శాసిస్తున్నాయి. తెలుగుదేశం వ్యవహార శైలి వైసీపీకి భిన్నంగా ఉంటుంది. టిడిపి అధినాయకత్వం ఎప్పటికీ కమ్మ కులం చేతిలోనే ఉంటుంది. టిడిపి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ,చంద్రబాబు కుటుంబీకులే అవుతారు. అంతేకాక కమ్మ సామాజిక వర్గం ఒక ఓజోన్ లేయర్ లాగా టిడిపిని కాపాడుకుంటూ వస్తుంది. అయితే ఈ భావన ఎక్కడా కనిపించకుండా టిడిపి మొదటినుంచి బీసీలకు, ఇతర కులాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా కలరింగ్ చూపిస్తుంది. అందుకే బీసీ కులస్తుడైన అచ్చం నాయుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా తెర పై పెడతారు. బీసీలకు ఎస్సీలకు పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇస్తున్నట్లే చూపిస్తారు. అంతేకాదు వాళ్ళకి సముచిత గౌరవం కూడా ఉంటుంది. అందువల్ల టిడిపిలో కుల పరమైన అసంతృప్తి సాధ్యమైనంత వరకు రాదు.వైసీపీ విషయానికొస్తే అలా ఉండదు. అది 100% రెడ్ల పార్టీ. ఎవరు ఎలా అనుకున్నా కూడా రెడ్ల కి అన్ని స్థాయిల్లోనూ ప్రాధాన్యం ఇస్తారు.పైకి మాత్రం జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు అని గట్టిగా అరుస్తుంటాడు. ఆ పార్టీలో ఎస్సీలు, బీసీలు నిర్ణయాత్మక శక్తి కానే కాదు. జగన్ సీఎం గా ఉన్నప్పుడు ఐదుగురు డమ్మీ డిప్యూటీ సీఎం లను పెట్టాడు. ఎస్సీలు ,బీసీలు, ఎస్సీలకు ప్రాధాన్యమిస్తూ డిప్యూటీ సీఎం పదవులు వాళ్ల కేటాయించాడు. కానీ వాళ్లు పూర్తిగా డమ్మీలనే విషయంబయట అందరికీ తెలుసు. అసలు రాజ్యాంగంలోనే లేని డిప్యూటీ సీఎం ఏ కులం వాడికి ఇచ్చినా ఒకటే. ఆ పోస్టుకి ప్రత్యేకంగా పవర్స్ ఉండవు. అది అందరిలాంటి మంత్రి పదమే.ఇక వైసీపీలో రెడ్ల ఆధిపత్యం ఎలా ఉంటుంది అనడానికి ఆ పార్టీలో రీజనల్ ఇన్చార్జిల నియామకమే ఒక ఉదాహరణ. పార్టీకి జగన్ మోహన్ రెడ్డి సెంటర్ పోల్ అయితే నాలుగు స్తంభాలాగా విజయ సాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహరించేవారు. ఉత్తరాంధ్రాకి ఇన్చార్జిగా జగన్?. విజయ్ సాయి రెడ్డిని నియమించాడు. అలాగే రాయలసీమకి ఇంచార్జిగా సజ్జల ఉండేవాడు. కోస్తా జిల్లాలకు మిథున్ రెడ్డి ఇన్చార్జిగా ఉండేవాడు. అసలు విజయసాయిరెడ్డి అనే వ్యక్తికి ఉత్తరాంధ్రకి సంబంధం ఏమిటో ఎవరికి తెలియదు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నన్నాళ్ళు విజయ్ సాయి రెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ్యమంత్రి లా వ్యవహరించాడు.ప్రతి వ్యాపారంలో, రియల్ ఎస్టేట్లో ఆయన వేలు పెట్టాడు. ఉత్తరాంధ్రని అల్లకల్లోలం చేసి వదిలిపెట్టాడు. అక్కడ వైసీపీ దారుణ ఓటమికి విజయ్ సాయి రెడ్డి ప్రధాన కారణం. ఇక మిథున్ రెడ్డికి కోస్తా జిల్లాలకి ఏ సంబంధము ఎవరికీ అర్థం కాదు. సాయిరెడ్డి అంతా అల్లకల్లోలం చేయకపోయినా మిథున్ రెడ్డికి కోస్తా జిల్లాల పాలిటిక్స్ అసలు అర్థం కాలేదు. కోస్తా జిల్లాల్లో మిథున్ పూర్తిగా వైఫల్యం చెందాడు. ఇక సజ్జల రాయలసీమ వ్యవహారాలను పట్టించుకున్నదే లేదు. ఆయన నెంబర్ 2 లా వ్యవహరించి మొత్తం పార్టీని ముంచాడు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మిగిలిన రెడ్లు అంతా సామంత రాజుల్లా వ్యవహరించారు. చివరికి ఓటమి తర్వాత కూడా మళ్లీ సాయిరెడ్డి నేను తీసుకెళ్లి ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టాడు జగన్. ఆ ప్రాంతం నాశనం అయిన?.. తన పార్టీ నాశనం అయిన కూడా సాయిరెడ్డి పై మమకారం పోలేదు జగన్ రెడ్డికి. సాయి రెడ్డి నిష్క్రమణ తర్వాత జ్ఞానోదయం అయ్యింది.చివరికి కాపు కులస్తుడైన కురసాల కన్నబాబుని ఇప్పుడు ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టారు. ఇది కేవలం ఉత్తరాంధ్రకి సంబంధించిన వ్యవహారమే కాదు పార్టీలో ఇప్పటికీ రెడ్ల హవాయే నడుస్తుందని మిగిలిన కులాల నాయకులు అంతర్గతంగా ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. పేరుకి ఎస్సీలు, బీసీలు అని నినాదాలు చేసినప్పటికీ పెద్ద పోస్టులన్నిటిలోనూ రెడ్లే ఇప్పటికీ వైసీపీలో చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా జగన్ చుట్టూ రెడ్లే ఉండేవారు. ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైయస్ అనిల్ రెడ్డి వీళ్లు జగన్ చుట్టూ దడి కట్టేవారు. బొత్స సత్యనారాయణ, ధర్మాన, కారుమూరి నాగేశ్వరరావు, దాడిశెట్టి రాజా, పేర్ని నాని, గుడివాడ నాని లాంటి వాళ్లకు సెకండ్ ప్రయారిటీ మాత్రమే దక్కేది. జగన్ ఆర్థిక వ్యవహారాలని పూర్తిగా రెడ్లు మాత్రమే హ్యాండిల్ చేసేవాళ్లు. చివరికి లిక్కర్ స్కామ్ లో కూడా రాజ్ కసిరెడ్డి కీలక పాత్ర పోషించాడు.వైసీపీలో రెడ్ల ఆధిపత్యం? ప్రభావం ఎంతగా ఉంటుందంటే మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో 54 అసెంబ్లీ సీట్లు ఎక్కడ ఒక్క బలిజ కి కూడా సీట్ ఇవ్వకుండా ధైర్యంగా, మొండిగా బరిలోకి దిగాడు జగన్. అదేమని అడిగితే బలిజలు ఈసారి మనకు ఎలాగూ ఓటు వేయరు. కనుక వాళ్లకి టికెట్ ఇచ్చి వృధా అని నిర్మోమాటంగా చెప్పేసాడు జగన్. ఇక జగన్ హయాంలో పార్టీలో రెడ్లే ఎక్కువగా సంపాదించారు. వ్యాపారాలు కూడా భారీగానే చేశారు. విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మిథున్ రెడ్డి, సుబ్బారెడ్డి ఐదేళ్లలో ఒక్కరోజు కూడా వృధా చేయకుండా కుమ్మి పడేశారు. సాయి రెడ్డి విశాఖలో వ్యాపారాలు విస్తరించాడు. సజ్జల?. ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి తెలివిగా పైకి కనబడకుండా మైన్స్, ఎడ్యుకేషన్, స్కూల్స్, టాబ్స్ ఇలాంటి వాటిలో కోట్లు కొట్టేశారు. ఇక లిక్కర్ స్కామ్ మొత్తం మిథున్ రెడ్డి కనుసన్న లోనే జరిగింది. సుబ్బారెడ్డి ఆయన కుమారుడు కాకినాడ సీ పోర్టు, ఎస్సీ జడ్ లో వాటాలు కొట్టేశారు. మిగిలిన కులాల నాయకులకు అవినీతిలో కూడా ఎక్కడ జోక్యం చేసుకోకుండా అడ్డుకున్నారు.ఇప్పుడు అధికారం పోయాక దీనిపై బాగా చర్చ జరుగుతుంది. పార్టీలో రెడ్ల ఆధిపత్యం ఏమాత్రం తగ్గలేదు. మిగిలిన కులాల వాళ్లందర్నీ ప్రెస్ మీట్ లకి, ధర్నాలకి, ఆందోళనలకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఇప్పటికీ జగన్ తో క్లోజ్ డోర్ మీటింగ్స్ లో మాట్లాడుకునేది రెడ్లే అని పార్టీలోనే బహిరంగంగా చెప్పుకుంటూ ఉంటారు.ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన కులాల వాళ్ళు పార్టీలో ఉండాలా వెళ్లిపోవాలా అని చర్చించే నాయకులు లేకపోలేదు. టిడిపిలోకి వెళ్తే అక్కడైనా కమ్మ ఆదిపత్యమే కదా?. లోకి వెళ్దాం అంటే అది భవిష్యత్తు లేని పార్టీ?. తిట్టుకుంటూనో తుమ్ముకుంటునో వైసీపీలోనే ఉండాలా? లేక నిత్యం నిరసన గళం వినిపిస్తూ ఉండాలా అనే మీ మాంసలో కొట్టుమిట్టాడుతున్నారు వైసీపీలో మిగిలిన కులాల నేతలు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

### శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే , మాజీ మంత్రి.

పుట్టపర్తి :08(శ్రీచక్ర) విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన రైతు నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి మండలం రాజువారి పల్లి గ్రామానికి చెందిన రైతు నంబూరి ప్రసాద్ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందారు ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ఆ గ్రామానికి విచ్చేసి ప్రసాద్ అంత్యక్రియలకు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ వీరాభిమాని అయిన మృతి తో తీవ్రంగా చలించిపోయిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఆ కుటుంబాన్ని పరామర్శించారు .మృతుడు ప్రసాద్ భౌతికాయానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే ప్రసాద్ మృతి అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ తో పాటు పల్లె కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రసాద్ అంత్యక్రియలకు వందల మంది తరలివచ్చారు. అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఈ విషాద వార్తతో దుఃఖసాగరంలో మునిగిపోయారు.మృతుడు ప్రసాద్ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని తెలిపారు . గ్రామంలో చిన్న వయసులోనే అత్యంత మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ,అయన లేని లోటు తీర్చలేనిదన్నారు. దుఃఖ సాగరంలో ఉన్న ఆ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని టిడిపి కన్వీనర్ విజయ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య ,స్థానిక సర్పంచ్ టిడిపి నాయకులు సుభాస్ జగదీష్ ,,టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లా ఆగిన కేబినెట్ విస్తరణ...

హైదరాబాద్, ఏప్రిల్ 8,(శ్రీచక్ర) రేపోమాపో తెలంగాణ కేబినెట్ విస్తరణ విస్తరణ జరగబోతోందన్న ప్రచారం ఊపందుకున్న వేళ? అదంతా ఉత్తిదేనన్న కొత్త ప్రచారం తెరమీదకొచ్చింది.నిజానికి పదిరోజుల ముందే.. మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం ఫైనల్ అయిపోయిందనే ముచ్చట రాజకీయవర్గాల్లో బలంగా వినిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులతో సమావేశమైన రాహుల్‌గాంధీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారనీ, ఏప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనీ.. హస్తం నేతలే లీకులిచ్చారు. కానీ, ఆ తేదీ దాటిపోయినా? కేబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి నిర్ణయమూ రాలేదు.. ప్రస్తుతం తెలంగాణ మంత్రిమండలిలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ, ఆశావహుల సంఖ్య మాత్రం అరవై ఆరుకు మించి ఉండొచ్చు. పార్టీ పెద్దలు ఎంత ప్రయత్నించినా? జిల్లా ,సామాజిక సమీకరణలు ఎంత బేరీజు వేసుకున్నా? అంతమందిని ఈ ఆరుపదవుల్లో సర్దేయడం అంత వీజీ కాదు. అందుకే, విస్తరణ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కేబినెట్‌లో స్థానం కోసం కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎక్కువగా పోటీ ఉంది. పరిస్థితి చూస్తుంటే.. ఆరు పదవుల్లో ఒకటి మాత్రమే రెడ్డి నేతకు ఇచ్చే అవకాశం ఉందట. దీంతో, ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ హైకమాండ్ ఉందట. నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్–రంగారెడ్డి జిల్లాల నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డిలు.. బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో వీరిలో ఎవరికి ఇచ్చినా మిగితావారి అసంతృప్తిని కంట్రోల్ చేయడం కష్టసాధ్యమైన విషయం. అందుకే విస్తరణవైపు జాగ్రత్తగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ హైకమాండ్.కేబినెట్‌లో సామాజిక సమతుల్యత అనే అంశం.. ఇప్పుడు కీలకంగా మారింది. బీసీ,ఎస్సీ, ఎస్టీ సాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు? ఎవరికివారుగా హైకమాండ్‌కు లేఖలు రాస్తుండటం? మంత్రివర్గ విస్తరణను మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లపేర్లు బీసీ సామాజిక వర్గంనుంచి పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతుండగా.. మాదిగ, లంబాడా ఎమ్మెల్యేలు తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ.. మూకుమ్మడిగా కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖలు రాశారు. ప్రాంతాలవారీగా విడిపోయిన నేతలు? తమకు అవకాశం ఇవ్వాలంటూ ఢిల్లీవెళ్లి మరీ విజ్ఞాపనలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ హైదరాబాద్, రంగారెడ్డి నేతలకు కేబినెట్‌లో చోటు ఇవ్వలేదనీ.. ఈదఫా అవకాశం కల్పించాలనీ? ఖర్గేను కలిసి మరీ విజ్ఞప్తి చేశారు ఆ ప్రాంత ఎమ్మెల్యేలు. ఓవైపు లేఖలు.. మరోవైపు విజ్ఞప్తులు? ఇంకోవైపు సామాజిక లెక్కలు.. అంతకంతకూ పెరిగిపోతున్న ఆశావహులు? వెరసి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదన్న ముచ్చట వినిపిస్తోంది. అందుకే, కేబినెట్ విస్తరణను మరోసారి వాయిదా వేసినట్టు ప్రచారం జరుగుతోంది.మంత్రివర్గ విస్తరణపై జరుగుతున్న హడావుడి అంతా ఒకెత్తయితే..

సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ మరో ఎత్తు అన్నట్టుగా మారింది. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేసిన ఈ సీనియర్ నేత.. నల్గొండ జిల్లాకు మూడో మంత్రి పదవి విషయంలో ఏవిధంగానూ స్పందించకపోవడం ఆసక్తిరేపుతోంది. దీంతో, ఆ జిల్లానుంచి భారీ స్థాయిలో ఉన్న ఆశావహుల్లో ఆందోళన మొదలైందట. ఇప్పటికే ఆ జిల్లా నుంచి రాజగోపాల్‌రెడ్డి, అద్దంకి దయాకర్, పద్మావతి, శంకర్ నాయక్, బాలూనాయక్.. ఈ రేసులో ఉన్నారు. విస్తరణలో ఒక రెడ్డినేతకు అవకాశం ఇస్తామంటూ ఇటీవల రాష్ట్రనేతలకు చెప్పిన హైకమాండ్ పెద్దలు.. ఎవరికివ్వాలో తేల్చిచెప్పాలని అడిగారట. రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయగా? కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మళ్లీ మాట్లాడుదామంటూ.. మీటింగ్‌ను ముగించారంట పెద్దలు ఉమ్మడి వరంగల్ నుంచి దొంతి మాధవ రెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

## గ్యాస్ ధర తగ్గించాలని నిరసన

విశాఖపట్నం,(శ్రీచక్ర) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని విశాఖ సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. నగరంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రం దేశ ప్రజలపై బాదుడు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఎప్పుడు లేని విధంగా ఒకేసారి 50 గ్యాస్ ధర పెంచిందన్నారు. మరో వైపు ? పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై 2 రూపాయలు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ ఛార్జీలు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మళ్లీ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల పై మరింత భారాలు పడనున్నాయన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని లేకపోతే ప్రభుత్వాలకు తగిన బుద్ధి ప్రజలు చెబుతారని హెచ్చరించారు.

## బెల్ట్ షాపులను అరికట్టాలి

నరసాపురం,(శ్రీచక్ర) మద్యం బెల్టు షాపులు తక్షణ అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తిగా నరసింహమూర్తి డిమాండ్ చేశారు ఈరోజు నరసాపురం ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్లుగీత కార్మికులు మోకులు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఐదు వేలకు పైగా రాష్ట్రంలో 70 వేలకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ చోద్యం చూస్తుందని. రాష్ట్రంలో అక్రమ మద్యం వరదల పారుతుంటే అరికట్టాల్సిన కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తాటికల్లు అమ్మకాలు లేకుండా మా బ్రతుకులను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలని. కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని. వృత్తి చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులు రాత్రి పగలు అని తేడా లేకుండా రోడ్డు పక్కనే కుర్చీలు టేబుల్స్ వేసుకుని యదేచ్ఛగా అమ్ముతుంటే అరికట్టే ధైర్యం ప్రభుత్వానికి లేదా అని ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరికలు ఏమయ్యాయి అని. నరసాపురం ఏరియాలో మంచినీరు లేక గ్రామాలు ఎన్నో ఉన్నాయని బెల్టు షాపులు లేని గ్రామం కానీ. మద్యం దొరకని గ్రామం కానీ ఎన్నో ఉన్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో నరసాపురం డివిజన్ కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క చంటి తదితర కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రాంబాబుకు మెమె??ండం అందించారు.

## ఆరోగ్య అవగాహనపై 2 కె రన్

(శ్రీచక్ర) కాకినాడ మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్య జీవనం గడపవచ్చునని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాకినాడ సూర్య గ్లోబల్, టీమ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హాస్పటల్ నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు ఆరోగ్య అవగాహన పై 2 కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ మాట్లాడుతూ ప్రతి మనిషి చిన్న వయసు నుండి ప్రతిరోజూ వ్యాయామం, పోషకాలు కలిగిన సంప్రదాయ ఆహారం తీసుకోవాలని అన్నారు. సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్,హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ః ష్ణ.ఖ.నా.వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం,వ్యాయామం నుండి పౌష్టిక ఆహారం తింటూ సమయానికి రక్షణ టీకాలు వేయించుకుంటూ భవితవ్యాన్ని బలపరుచుకోవాలని తెలియజేశారు

# కార్పొరేటర్ భౌతికకాయానికి కమిషనర్ నివాళి



కర్నూలు, ఏప్రిల్ 8 (శ్రీచక్ర): మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యం కారణంగా కన్నుమూసిన 38వ వార్డు కార్పొరేటర్ రాచపూడి రవికుమార్ అలియాస్ గిప్సన్ భౌతికకాయాన్ని స్టాంటన్‌పురంలోని ఆయన నివాసం వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ యస.రవీంద్ర బాబు సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు గిప్సన్ మృతదేహానికి మేనేజర్ యన్.చిన్నరాముడు, సూపరింటెండెంట్ రామక్రిష్ణ, ఆర్ఐ జి.ఎం. శ్రీకాంత్ నివాళులు అర్పించారు.

# 'పురమిత్ర' యాప్ ద్వారా నగరపాలక సేవలు పొందండి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



కర్నూలు, ఏప్రిల్ 8 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం నగరాల్లో, పట్టణాల్లో స్థానిక సంస్థల సేవలను పౌరులకు సులువుగా అందించేందుకు వీలుగా రూపొందించిన 'పురమిత్ర' యాప్‌ను నగర ప్రజలు డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సంస్థ సేవలను సులువుగా పొందాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పార్కుల్లో పరికరాలు, రహదారుల మరమ్మత్తులపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను సైతం చెల్లించవచ్చుని, ప్లేస్టోర్ లేదా యాప్‌స్టోర్ నుండి పురమిత్ర యాప్‌ను ప్రజలు డౌన్లోడ్ చేసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.

# క్రీడల్లో జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**-విన్నర్ లకు రూ. 15వేలు-రన్నర్ అప్పులకు రూ 10వేల నగదు బహుమతులు అందజేసిన.. రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ బి లక్ష్మన్న.**





మంత్రాలయం, ఏప్రిల్ 8, (శ్రీచక్ర) : క్రీడల్లో యువత రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న అన్నారు. మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం, బదినే హాల్ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన యువతకు విన్నర్ జట్టుకు రూ. 15వేలు, రన్నర్ జట్టుకురూ. 10వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోపాలకు, ఈర్ష్య అసూయాలకు తావు లేకుండా అన్ని టీములు చక్కగా ఆడి గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడాకారులందరూ స్పోర్టివ్ గా తీసుకొని చక్కగా ఆడి గేమ్స్ స్పిరిట్ చూపించినందుకు మాకు చాలా సంతోషంగా ఉందని లక్ష్మన్న ప్లేయర్స్ ను అభినందించారు. సభాధ్యక్షుడు ఎస్ చిన్న , టిడిపి సీనియర్ నాయకుడు, గ్రామ అధ్యక్షుడు నర్సింలు , ఏసన్న కృషితో గేమ్స్ ను విజయవంతం చేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నడిపించిన ఎస్ చిన్న ను, బిజెపి రమేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, ఏసన్న , టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు కోసిగి మండల అధ్యక్షుడు ఈ రెడ్డి , కోసిగి నాయకుడు నరసింహులు , కౌతాళం మండల నాయకులు ఎస్ చిన్న, తోవి సుమిత్ర, తోవి తిక్కన్న, తోవీ ఈరప్ప, అయ్యప్ప, సంఘీ నాగరాజు, బిజెపి నాయకులు రమేష్ గారు, జనసేన టిడిపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో నిత్య పూజలకు విరామం

మంత్రాలయం, ఏప్రిల్ 8(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం ఏకాదశి సందర్భంగా నిత్య పూజలకు విరామం పలికారు. ఏకాదశి కావడంతో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో మూల బృందావనాన్నికి నిర్మల్య అభిషేకం చేసి హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ఆదిపరాశక్తి మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి నిజ మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఏకాదశి కావడంతో శ్రీ మఠంలో నిత్య పూజలకు, అన్న దాన ప్రసాదాలకు విరామం పలికారు. నేడు (బుధవారం) ద్వాదశి సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్న దాన ప్రసాదాలను అందజేస్తారు.



# కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం

## 61 లక్షల రూపాయల 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

కర్నూలు, ఏప్రిల్ 8 (శ్రీచక్ర): కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంల లో క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.మంగళవారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి .భరత్ కార్డియాలజీ విభాగంలో 61 లక్షల రూపాయల ఖరీదు చేసే గుండె కు చెందిన సమస్యలను పసిగట్టే క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించారు. కార్డియాక్ క్యాత్ లాబ్ ను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఈ 2డి ఎకో డాప్లర్ మిషన్ వలన ఒక నెల వయసు ఉన్న శిశువుకు ఉన్న గుండె సంబంధిత సమస్యలను కనుగొనే అవకాశం ఉంటుందని, దీనివలన చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన చాలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మన రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ సరికొత్త వైద్య పరికరాలను ఈ ఆసుపత్రికి సమకూర్చుకుంటూ 2029 సంవత్సరం నాటికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయి కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు ముఖ్య ఆస్పత్రి గా ఉన్న






కర్నూలు సర్వజన ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి చేయటనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు ప్రత్యేకంగా ఒక విజన్ పెట్టుకుని కృషి చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈనెల 19వ తారీఖున ఆరోగ్యశాఖ మంత్రి కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శిస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఉన్న మిషన్ 15 సంవత్సరాల వయసు గల వారికి ఉపయోగపడేదని, ఈ మిషన్ నెలలోపు పిల్లల ను కూడా పరీక్షించడానికి ఉపయోగపడుతుందని , మంత్రిగారి సహకారంతో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఈ మిషన్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని గుండెలో వాల్వులు మార్చే దానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు.కార్డియాలజీ విభాగపు హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మిషన్ మెడికల్ కాలేజ్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా 61 లక్ష రూపాయల వెచ్చించి కొనడం జరిగిందని,దీని వలన చిన్నపిల్లల గుండె సంబంధిత అన్ని పరీక్షలు మనము ఇక్కడే చేసుకునే అవకాశం ఉంది అని తెలిపారు. ఈ సమావేశానికి ఆస్పత్రి సూపర్ మెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కార్డియాలజీ విభాగ హెడ్,ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ లలిత కుమారి మరియు సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నుపై 5% రాయితీ సద్వినియోగం చేసుకోండి

## పన్నుదారులకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు విజ్ఞప్తి
## నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రం పరిశీలన



కర్నూలు, ఏప్రిల్ 8 (శ్రీచక్ర): భవన, ఖాళీ స్థలాల యజమానులు సత్వరమే ఆస్తి పన్నులు చెల్లించి 5% పన్ను రాయితీ పొందగలరని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పన్నుదారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. పన్ను చెల్లింపుదార్లతో మాట్లాడి, సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 4 రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 267 జారీ చేసిందని, దాని ప్రకారం 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 30 లోపు నగరంలోని భవనాలు, ఖాళీ స్థలం పన్నులను చెల్లించిన వారికి 5% రాయితీ వర్తిస్తుందని వెల్లడించారు. అన్‌లైన్‌లో సోమవారం డిమాండు జనరేట్ చేయగా, రెండు రోజుల్లోనే పన్నుదారులు రూ.2.5 కోట్లు పన్నులు చెల్లించడం హర్షణీయం అన్నారు. త్వరలో నగరంలో మరో మూడు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్లో సైతం పన్నులను చెల్లించవచ్చని, ఆస్తి పన్నుతో పాటు ప్రజలు తాగునీటి కొళాయి చార్జీలను సైతం చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారికి తాగునీటి సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు. సకల సౌకర్యాలు కల్పిస్తున్న నగరపాలక సంస్థకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావాలి

**రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కి బడ్జెట్ కేటాయించని విధంగా హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కు రూ. 3,240 కోట్ల బడ్జెట్ కేటాయింపు**
**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

కర్నూలు, ఏప్రిల్ 08 ( శ్రీచక్ర): జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఇంజనీర్లను, ఏజెన్సీ లను అధికారులను ఆదేశించారు. మంగళవారం పత్తికొండ సమీపంలో 119 కి .మీ నుండి 114 కి. మీ వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతి పై అధికారులు, ఏజెన్సీ ల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ అన్నారు.. స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించారన్నారు.. 2014 - 19 లో నారా చంద్రబాబు నాయుడు 5 వేల కోట్ల రూపాయల నిధుల ను హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయించారన్నారు.. 2019 సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో వారు కనీసం 500 కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెట్టలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు లలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చేర్చడం జరిగిందన్నారు ... మొన్న బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఏ ప్రాజెక్ట్ కి కేటాయించని విధంగా 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు...గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే క్లియర్ చేసే విధంగా బడ్జెట్ లో నిధులను కేటాయించడం జరిగిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు. అందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను 9 ప్యాకేజీ లుగా విభజించడం జరిగిందన్నారు... 0 నుండి 88 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 88 నుండి 216 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 216 నుండి 400 కిలోమీటర్ల





వరకు 5 ప్యాకేజ్లు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75 కిలోమీటర్ల వరకు 2 ప్యాకేజ్ లు మొత్తం 9 ప్యాకేజీ లుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నీరు అందించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు...పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీ ల మీద ఉ ఒదన్నారు... ఈ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 10 రోజులకు ఒకసారి సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు... అదే విధంగా తాము కూడా ప్రతి వారం అధికారులతో నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. 2025 సంవత్సరం జూన్ 10వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనులు పూర్తి చేయాలని ర ముఖ్యమంత్రి నిర్దేశించారని, అందువల్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ ల వారీగా ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు.. త్వరితగతిన ఎర్త్ వర్క్ పూర్తిచేసి లైనింగ్ పనులను ప్రారంభించాలని మంత్రి ఇంజనీర్లను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు.. తగినన్ని యంత్రాలను ఏర్పాటుచేసి పనులు వేగంగా అయ్యేలా చూడాలన్నారు..తగిన బడ్జెట్ కేటాయించాం..ముఖ్యమంత్రి త్వరగా పూర్తి చేయాలని తాపత్రయ పడుతున్నారు.. పనులు చేయడంలో జాప్యం చేస్తే ఎలా.. నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి అధికారులను హెచ్చరించారు.. .. ఏవైనా పర్మిషన్ లకు సంబంధించి సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అధికారులకు సూచించారు..మరో వారంలో మళ్లీ ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని, అంతలోపు గణనీయంగా ప్రోగ్రెస్ చూపించాలని మంత్రి అధికారులను ఆదేశించారు..జూన్ 10 లోపు పనులను పూర్తి చేసి కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, , వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు తుగ్గలి నాగేంద్ర,విష్ణువర్ధన్ రెడి తదితరులు పాల్గొన్నారు..

# ఇండస్ట్రీస్ తెచ్చి వలసలు నివారించేందుకు కృషి చేస్తున్నాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

కర్నూలు, ఏప్రిల్ 8 (శ్రీచక్ర): ఇరిగేషన్ మంత్రి కర్నూలు జిల్లాకు ఇంచార్జి మంత్రిగా ఉండటం సంతోషించే విషయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం డీడీఆర్సీ సమావేశంలో ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధిపై సమీక్షించిన అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. ఇరిగేషన్ మంత్రిగా నిమ్మల రామానాయుడు, ఇండస్ట్రీస్‌కి సంబంధించి తాను ఇద్దరం జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. నీటి వనరులు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు వచ్చేందుకు ఎంతో ఆస్కారం ఉంటుందన్నారు. పరిశ్రమలు రావడం వల్ల ఉపాది, ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫలితంగా జిల్లాలో సంపద పెరిగి వలసలు తగ్గిపోతాయన్నారు.



# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్, నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు పునఃప్రారంభం

ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్య శ్రీ సేవలు) నేటి నుంచి యథాతథంగా కొనసాగనున్నాయి. బకాయిలు రూ. 500 కోట్ల తక్షణం విడుదలకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దాంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, నెట్‌వర్క్ హాస్పిటల్స్ సమ్మె విరమించాయి. ఎన్టీఆర్ వైద్య సేవలు మంగళవారం నుంచి ఏ ఆటంకం లేకుండా కొనసాగుతాయని పేద ప్రజలకు శుభవార్త చెప్పారు. ఆశా ( యాఉం) కార్యవర్గం సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దాంతో సమ్మె విరమిస్తున్నట్లు ఆషా టీం ప్రకటించిందిముఖ్య గమనికడా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ నుంచి హాస్పిటల్ ఎంపానెల్, నెట్వర్క్ హాస్పిటల్ బిల్లులు చేయిస్తామని, జరిమానాలు విధించకుండా, తనిఖీలు లేకుండా చూస్తామని కొంతమంది ఆగంతుకులు అధికారుల పేర్లు చెప్పుకొని హాస్పిటల్స్ వారిని సంప్రదిస్తున్నారు. దీనిపై డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వారు పోలీసులకి ఫిర్యాదు చేశాం. హాస్పిటల్ యజమాన్యము ఇలాంటి ఫేక్ కాల్స్ వస్తే ఈ క్రింది హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వవలసినదిగా డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ముఖ్య కార్య నిర్వహణాధికారి కోరారు. హెల్ప్ లైన్ నెంబర్: 9281074745

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
బుధవారం 09 ఏప్రిల్ 2025

## బిజెపి నూతన మండలాధ్యక్షులుగా పులి.సురేష్ ఎంపిక..

### పులి.సురేష్ ను బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ బొమ్మి శ్రీహరి, పనబాక.కోటేశ్వరరావు,తదితర బిజెపి నాయకులు..,

కోట ఏప్రిల్ 8 (శ్రీచక్ర) : కోట మండలంలో బిజెపి మండల అధ్యక్షులుగా పులి.సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కోట మండలంలోని తాహాసిల్దార్ కార్యాలయం ఆర్ అండ్ బి రోడ్డు సమీపంలో ఉన్న పులి.సురేష్ నివాస గృహం వద్ద బిజెపి కోట మండల ఎన్నికల అధికారి డాక్టర్ బొమ్మి.శ్రీహరి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ బొమ్మి శ్రీహరి,పనబాక.కోటేశ్వరరావు లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ప్రజలు అభివృద్ధి మార్గంలో ఉంటున్నారన్నారు. అంతేకాకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగతంగా కాకుండా పరిసరాలను కూడా పరిశుభ్రత వాతావరణంలో తీసుకురావాలనే ఉద్దేశంతో ఇలాంటి పథకాలను ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన,జాతీయ ఆరోగ్య మిషన్,సర్వ శిక్ష అభియాన్, మధ్యాహ్నం భోజన పథకం,తదితర లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు.అనంతరం కోట మండలంలో పులి.సురేష్ ను బిజెపి మండల స్థాయి ఎన్నికల అధికారి డాక్టర్ బొమ్మి.శ్రీహరి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు,తదితర బిజెపి నాయకులు కలిసి బిజెపి పార్టీ కండువా కప్పి ఘనంగా పూలమాలలు, శాలువాలతో బిజెపి పార్టీ లోకి ఆహ్వానించారు.అంతేకాకుండా పులి. సురేష్ ను కోట మండల బిజేపి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల స్థాయిలో బిజెపి పార్టీ బలోపేతనానికి కృషి చేయాలని పులి సురేష్ ను కోరారు.అదేవిధంగా మండల స్థాయిలో ఉండే బిజెపి నాయకులతో కలిసి మెలిసి పార్టీ అభివృద్ధికి తోడ్పాటును అందించే విధంగా ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మి. శ్రీహరి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు,జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు.గిరిధర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పామంజి .కృష్ణయ్య,మాజీ మండల అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు,తదితర బిజెపి నాయకులు, సురేష్ అభిమానులు,బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి గారి కన్నుల పండుగగా కళ్యాణం





కోట ఏప్రిల్ 8 (శ్రీచక్ర): కోట మండలం చిట్టేడు గ్రామంలోని వెలసి ఉన్న అతి పురాతన దేవాలయం శ్రీ సీతా సమేత కోదండరామ స్వామి వారి దేవస్థానం నందు నవరాత్రుల్లో భాగంగా స్వామివారి కల్యాణం ఘనంగా జరిగింది.విద్యుత్ దీపాలంకరణలతో భక్తులతో దేవాలయం రామనామ స్మరణలతో మారూ మ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి శశాంక్, దేవస్థాన భక్త బృందం,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## 10 న పామర్రు, రామచంద్రపురంలో మెగా జాబ్ మేళా మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రాపురం, ఏప్రిల్,8(శ్రీచక్ర) రామచంద్రపురం నియోజవర్గంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకుని ఖాళీగా ఉంటున్న నిరుద్యోగులకు ఇది ఒక శుభవార్తే నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయం, ఆదేశాలు మేరకు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్ సత్యం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి స్థానిక వివిఎస్ఎం కళాశాలలో, అలాగే కె.గంగవరం మండలం పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 700 మందికి కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ ఏరియాలో పనిచేసే వారికి రూ.12,400/- వరకు జీతం, ఉచిత భోజన సదుపాయం, ఈ ఎస్ ఐ, పిఎఫ్ కటింగ్ లుంటాయన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో పని చేసే వారికి రూ.15 వేలు నుంచి 18 వేలు వరకు జీతం ఇస్తారని, భోజన సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ లుంటాయన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పదవ తరగతి, ఇంటర్ పాసైన మార్క్ లిస్టు, ఆధార్ కార్డు, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలుతో హాజరుకావాలని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.



## మూగ జీవాలకు మంచి నీరు పెట్టాలి: యాట్ల వాటిని ప్రేమతో ఆదరిస్తే అనుభూతే వేరు.





రామచంద్రపురం, ఏప్రిల్ 8 (శ్రీచక్ర)మూగ జీవాలను ప్రతీ ఒక్కరూ ఆదరించి ప్రేమ చూపాలని రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు కోరారు. ఈమేరకు మంగళవారం ద్రాక్షారామంలో ఆయన ఇంటి వద్ద ఒక ఆంబోతు నీరసంతో వస్తుండటంతో ఆయన గమనించి వెంటనే ఆవుకు పండ్లు పెట్టి నీరు అందించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ వేసవి కాలంలో విపరీతంగా ఎండలు కాస్తున్న సందర్భంగా ప్రతీ ఒక్కరూ తమ గృహాలు వద్ద మానవ దృక్పథంతో ఒక తొట్టె లో మంచి నీరు పెట్టీ మూగ జీవాలకు దాహం తీర్చాలని కోరారు.వాటిని ఆదరిస్తే అనుభూతే వేరని ఆయన పేర్కొన్నారు.మంచినీరు తాగిన తరువాత ఆంబోతు వెళ్ళిపోకుండా తన చేతిని నిమరడం,నాకడం వంటి పనులు తనకు మంచి అనుభూతిని కలిగించిందని ఈసందర్భంగా నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.

## అదనపు జిల్లా జడ్జికి బార్ అసోసియేషన్ వీడ్కోలు






రామచంద్రపురం, ఏప్రిల్ 8(శ్రీచక్ర)రామచంద్రపురం అదనపు జిల్లా జడ్జి ఎం.శంకర రావు చిత్తూరు ఫోక్స్ కోర్టు నకు బదిలీ అయిన సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి వీడ్కోలు పలికింది.ఈమేరకు మంగళవారం బార్ అసోసిషన్ తరపున అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు ,కార్యదర్శి వరాహ బొడ్డునరసింహ మూర్తి లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధాన సివిల్ జడ్జి, అదనపు సివిల్ జడ్జి లు శంకర రావు సేవలను కొనియాడారు. సీనియిర్ న్యాయవాది మాజీ అధ్యక్షులు హరినాధ్ రెడ్డి మాట్లాడుతూ అదనపు జిల్లా జడ్జిగా శంకర రావు న్యాయవాదులందర్నీ సమద్రుష్టితో చూసారని అందువల్ల అయన కోర్టు నందు జూనియర్ న్యాయవాదులు కూడా కేసులు వాదించగలిగారని అన్నారు .కేవలం 2నెలల సమయం లోనే బార్ తో మంచి అనుబంధం ఏర్ప దినదని అన్నారు . సంయుక్త కార్యదర్శి జానకి వందన సమర్పణ చేయగా.కోశాధికారి చింతపల్లి శ్రీను, కల్చరల్ సెక్రటరి , నారాయణ రావు,లేడీ రిప్రెసెంటేటివ్ పద్మకుమారి, జాయింట్ సెక్రటరీ శేష సీనియిర్ న్యాయవాదులు మాగాపు అమ్మి రాజు,పి. శాస్త్రీ,కముజు సూర్యనారాయణ, పోలిశెట్టి శ్రీనివాస రావు,అల్లం గానిరాజు,బి. సూర్యనారాయణ,పిల్లి మురళి మోహన్, సాయిప్రసాద్, మణిబాబు, జయశంకర్, నరేంద్రకుమార్ రెడ్డి జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కోకో గింజలకు మద్దతు ధర కల్పించాలి...





జీలుగుమిల్లి ఏప్రిల్ 08 (శ్రీ చక్ర)కోకో గింజలకు మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలం లోని దర్భగూడెం గ్రామం లో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన కోకో గింజలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల.సీతారామయ్య మాట్లాడుతూ కోకో గింజలకు మద్దతు ధర 900 కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా తడిసిన కోకో గింజలను కూడ అదే రేట్ కు కొనాలని కోరారు.ఈ కార్యక్రమం లో రైతుసంఘం మండల అధ్యక్షులు దాసరి జానకి రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవం పండుగ

కడప ఏప్రిల్ 8 (శ్రీ చక్ర),ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలో జరిగిన సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర విభజన అయ్యాక దేవాదాయ శాఖ నుంచి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీటీడీలో విలీనం చేశారని, అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గుర్తు చేశారు.2019లో కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించాలని, అన్నమయ్య నివసించిన ప్రాంతం కనుక ఇక్కడే టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించాలని సీఎం భావించారని గుర్తు చేశారు.ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పండుగకు ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి సీఎం చంద్రబాబు వస్తున్నారని వెల్లడించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు. సీఎం వచ్చి వెళ్లేంత వరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైవే సెక్టార్ లలో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల నుండి అంబులెన్స్ లను అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాలు పెంచాలని, వేసవి నేపథ్యంలో ఫైర్ సర్వీస్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు వెలుపలికి సులువుగా వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయాన్ని ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పనిచేసి సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కల్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదం కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమీక్షకు ముందు కల్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లపై మంత్రులకు జిల్లా కలెక్టర్, టీటీడీ జేఈవో, జిల్లా ఎస్పీ, టీటీడీ సీవీఎస్వోలు నివేదించారు.

## అవార్డు గ్రహీత డిగ్రీ విద్యార్థి సత్యవర్ధనకు ఘన సన్మానం..





రామచంద్రపురం, ఏప్రిల్ 8 (శ్రీచక్ర)రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇ.సత్యవర్దన్ కు "వికసిత్ భారత్ " అనేఅంశంపై చిత్రకళా పోటీల్లో ఆల్ ఇండియా యువచిత్ర కళారత్న" అవార్డును సొంతం చేసుకున్నారు . ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహె. రామకృష్ణ విద్యార్థి సత్యవర్ధన్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. అదే విధముగా ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ డి ఓ రవికుమార్ సత్యవర్ధన్ సాధించిన విజయానికి అనందిస్తూ, తోటి విద్యార్థులు సత్యవర్ధన్నుచూసి ప్రేరణపొందాలని2000 రూపాయిలు నగదు బవరుమతి అందించారు.ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని సత్యవర్దన్ కు అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ బకాయి వేతనాలు రెండు కోట్ల చెల్లించాలి?.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్

పరవాడ ఏప్రిల్ 8, (శ్రీ చక్ర):గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు మండలంలో రెండు కోట్ల రూపాయలు చెల్లించాలి. పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం రావాడ పంచాయతీ రేఖ వాన పాలెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని , ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు మండలంలో రెండు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019- 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024 కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షకీలా బేగం, అని మునిసా, భారతి, సోమలమ్మ, లక్ష్మి, ఆలీ, మదీనా, రమణి మునిసా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వరంగల్ సభను విజయవంతం చేయాలి

హైదరాబాద్ ఏప్రిల్ 8, (శ్రీ చక్ర)పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు అ లు సురభి వాణి దేవి, శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, పలు నియోజకవర్గ ఇంచార్జి లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ లలో పార్టీ పతాకాలను ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అదేరోజు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు రేపటి నుండి నియోజకవర్గ స్థాయి సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20 వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ జనరల్ బాడీ నిర్వహించడం జరుగుతుందని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిధిగా హాజరవుతారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గా కేసీఆర్ నాయకత్వంలో ఆదర్శవంతమైన పాలనతో అభివృద్ధి లో దేశానికే తెలంగాణ ను రోల్ మోడల్ గా నిలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు.

# ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ

ఏలూరు, ఏప్రిల్ 8(శ్రీచక్ర) , అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న కీలక నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా దిగుమతులపై సుంకాలను 3% నుండి 26% వరకు పెంచడంతో, ఏపీ నుంచి ఎగుమతి అయ్యే వనామీ రొయ్యల ధర ఒక్కసారిగా పడిపోయింది. దీని ప్రభావంతో రూ. లక్ష విలువైన రొయ్యలు ఇప్పుడు లక్షా 26 వేలు ఖర్చవుతుండగా, రవాణా, ప్యాకింగ్ తో కలిపి మొత్తం ఖర్చు 50% పెరిగిపోయింది.ఇక ఎగుమతి దారులు ధరలు కేజీకి రూ. 30 నుంచి 50 వరకు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో 100 కౌంట్ రొయ్యల ధర రూ. 250 ఉండగా, ఇప్పుడు అది రూ. 210కి పడిపోయింది. ఈ నెల 9వ తేదీ నుంచి అమెరికా సుంకం అమల్లోకి రానుంది. ఏటా ఏపీ నుంచి 17.2 లక్షల టన్నుల వనామీ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతుండగా, ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రోజుకు 2 వేల టన్నులు వెళ్తున్నాయి.రైతుల ఆందోళనల నేపథ్యంలో, సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. రొయ్యలపై సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మత్స్యరంగం ఏపీ జీడీపీలో 11% వాటాతో కీలకంగా ఉందని, ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా ఉండాలని ఆయన లేఖలో వివరించారు. అధిక సుంకాల వల్ల విదేశీ ఆర్డర్లు రద్దవుతుండటంతో పాటు, గిడ్డంగుల్లో నిల్వ స్థలాలు కూడా లేవని ఆయన వెల్లడించారు.ఇక కేంద్రం ఆక్వా రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ భరోసా ఇచ్చారు. అయితే, రైతులు ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వ్యాపారవర్గాలే ధరలు కుదించే సిండికేట్‌గా మారారని ఆరోపిస్తూ, రైతులకు అండగా పోరాడతామని స్పష్టం చేశారు.ప్రభుత్వమే దోచుకుంటుంది...ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- రూ.210కి పడిపోయిందని చెప్పారు.చంద్రబాబు నాయుడు ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుంటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు?ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200-210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించుకుంటోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే.ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం.కోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నా నాటికీ రేట్లు తగ్గడంలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. ఇప్పుడు ఆర్బీకే వ్యవస్థను నాశనం చేసి, అత్యధికంగా ఆర్జిస్తున్న రంగాన్ని దెబ్బతీస్తున్నారు.చంద్రబాబు.. ఇప్పటికైనా కళ్లు తెరవండి. వెంటనే రొయ్యలకు ధరలు ప్రకటించి, ధరల పతనాన్ని అడ్డుకోండి. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి.

## మళ్లీ వైసీపీ అదే...గోల

తిరుపతి ఏప్రిల్ 8(శ్రీచక్ర) ,2024 ఎన్నికల టైమ్ లో వైసీపీ ప్రచారంలో చాలా చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ బొమ్మలు తయారు చేయించి, వాటిని జనంతో కొట్టించేలా, కొట్టి వారు ఆనందించేలా చేశారు. ఆ ముగ్గురి బొమ్మలతో రకరకాల ప్రచారాలు చేశారు. జనం ఇలాంటి జిమ్మిక్కులకు ఆకర్షితులయ్యారా, అసలు అలాంటి ప్రచారాన్ని నమ్మారా అనేది ఎన్నికల ఫలితాలతో తేలిపోయింది. ఫలితాలు తేడాగా వచ్చినా వైసీపీలో మార్పు రాలేదనడానికి తాజా ఉదాహరణలే నిదర్శనం.వైసీపీ మారలేదు, మారాలనుకోవట్లేదు. తాజాగా తిరుపతిలో వైసీపీ వాళ్లు ఓ వీధినాటకం వేశారు. ఆ పార్టీ యువనేత భూమన అభినయ్ రెడ్డి దీనికి కర్త, కర్మ, క్రియ. చంద్రబాబు, లోకేష్, పవన్ పాత్రలను సృష్టించి జూనియర్ ఆర్టిస్టులతో ఓ షో చేశారు. దీనికి వైసీపీ సోషల్ మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఇలాంటివాటిని జనం ఆసక్తిగా చూస్తారేమో కానీ, దీనివల్ల పార్టీకి ఏమేరకు ప్రయోజనం ఉంటుందనేది వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.కూటమి ప్రభుత్వంలో పెరిగిన విద్యుత్ ధరలపై వీధినాటక ప్రదర్శన అనే పేరుతో స్కిట్లు వేశారు. విద్యుత్ దోపిడీకి గుణపాఠం చెబుతామంటూ దాదాపు ఓ 20మంది జూనియర్ ఆర్టిస్ట్ లను తీసుకొచ్చారు. వీరిలో ముగ్గురికి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పాత్రలు ఇచ్చారు. మిగతా వారు సామాన్య ప్రజలుగా నటించారు. చివరిగా కూటమి ప్రభుత్వం తమ హామీలు అమలుచేయలేదని, కరెంటు చార్జీలు పెంచి ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ తీర్మానించారు. అంతే కాదు 2029లో వైసీపీదే ఘన విజయం అని ప్రకటించారు. 2029లో వైసీపీ గెలిచి, జగన్ సీఎం అయితే ఎలా ఉంటుందనే విషయాన్ని కూడా చూపించారు.గతంలో కూడా భూమన అభినయ్ రెడ్డి వీధి నాటకాలతో తిరుపతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం లేదంటూ ఆయన కొంతమంది మహిళలను తీసుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కారు. టికెట్ అడిగిన కండక్టర్ కి గతంలో చంద్రబాబు మాట్లాడిన వీడియోలను సెల్ ఫోన్లలో చూపించారు. ఈ నిరసన ప్రదర్శనకు జనం ఆకర్షితులయ్యారే కానీ, దానివల్ల వైసీపీకి కలిగిన ప్రయోజనం ఏంటనేది తేలడంలేదు. మరి జగన్ చెప్పిన సంపూర్ణ మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు హామీల గురించి అభినయ్ రెడ్డి సమాధానం చెప్పగలరా..? ఆ ప్రశ్నలకు మాత్రం బదులు లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది పూర్తి కాలేదు. అప్పుడే ఇలా వీధి నాటకాలంటూ వారిని టార్గెట్ చేయడాన్ని ప్రజలు ఏమేరకు హర్షిస్తారో చూడాలి.ఇలాంటి జిమ్మిక్కులతోనే వైసీపీ మోసపోయింది. సిద్ధం సభలకు భారీగా జనం వచ్చారని చెప్పుకున్నారు, సభలకోసం జనం వెళ్లే సమయంలో ఐప్యాక్ టీమ్ కొంతమంది ప్రజల్ని ముందుగానే సిద్ధం చేసి కొంత డ్రామా నడిపిందనే ప్రచారం కూడా ఉంది. సామాన్యుల లాగా వారు జగన్ ని కలవాలని ఆరాటపడటం, వారిని చూసి సడన్ గా జగన్ బస్సుని ఆపడం.. ఇలాంటి వాటిని ప్రజలు ఏమాత్రం నమ్మలేదు. నమ్మలేదనడానికి సాక్ష్యం ఎన్నికల ఫలితాలే. ఇప్పుడు కూడా అలాంటి జిమ్మిక్కులపైనే వైసీపీ ఆధారపడటం విశేషం.

## జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు?

### రాత్రి గస్తీ సిబ్బంది అప్రమత్తం..

రాయచోటి, ఏప్రిల్ 8(శ్రీచక్ర) :జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు రాయచోటి పట్టణంలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాత్రిపూట పోలీసులు నిర్వహిస్తున్న గస్తీని ఆయన స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లలో, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, అలాగే శివారు ప్రాంతాల్లోని పోలీస్ పెట్రోలింగ్ బృందాలను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ గస్తీ సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాత్రి 10:30 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై ఎవరూ తిరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట రాయచోటి పట్టణ సీఐ, బి.వి.చలపతి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ ఉన్నారు.

## నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు బంద్

విజయవాడ, ఏప్రిల్ 8,(శ్రీచక్ర) ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా పడకేశాయి. ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.3500కోట్లకు చేరడంతో సేవల్ని నిలిపివేస్తున్నట్టు ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల సంఘం ఆశా ప్రకటించింది. ఆరోగ్య శ్రీ బకాయిల విడుదల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 26సార్లు లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.ఏపీలో ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉ ండటంతో సేవల్ని నిలిపి వేస్తున్నట్టు ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల సంఘం - ఆశా గతనెలలోనే సమ్మె నోటీస్ ఇచ్చింది.కనీసం రూ.1500కోట్లు విడుదల చేస్తే కానీ సేవలు అందించలేమని తేల్చి చెప్పింది. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న బకాయిలతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించిన సేవలకు రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకున్నాయి. ఇప్పటి వరకు 26 సార్లు ప్రభుత్వానికి నిధుల విడుదల కోసం లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ స్థానంలో బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అమలు చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అందించే చికిత్సలకు ధరలు తక్కువగా ఉన్నాయని ఆస్పత్రులు అభ్యంతరం చెబుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 6 నుంచి దశల వారీగా చికిత్సలు నిలిపివేస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రల్లో ఆరోగ్య శ్రీ ఓపీలు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సేవల్ని నిలిపివేశారు. దాదాపు మూడు నెలలుగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో అరకొరగా సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య శ్రీ సేవల్ని ట్రస్టు ద్వారా కాకుండా బీమా కంపెనీల భాగస్వామ్యంలో అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద అన్ని రకాల చికి త్సలు నిలిపివేస్తామని ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈవో రవి, అడిషనల్ సీఈవో న్ ప్రసాద్‌బాబు, ఇతర అధికారులు.. ఆషా అధ్యక్షుడు డా. విజయ్ కుమార్, కార్యదర్శి అవినాశ్ ఇతర ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే ఉన్నారు.బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ట్రస్టు ప్రతినిధులు ఆస్పత్రుల యాజమాన్యాలకు వివరించారు. తాము ప్రభుత్వానికి ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినా బిల్లుల చెల్లింపుల్లో పురోగతి లేకపోవడంతో విధిలేక సేవలను నిలిపి వేస్తున్నట్టు ఆషా కార్యదర్శి అవినాశ్ వివరించారు. తాము గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆశా తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత విడుదల చేసిన బకాయిలు కంటే నెట్వర్క్ ఆస్పత్రులు అందిం చిన వైద్య సేవల విలువ ఎక్కువగా ఉందని తెలిపింది. గతేడాది ఏప్రిల్లో చేసిన వైద్య సేవలకు ఇంత వరకూ పూర్తి చెల్లింపులు జరగలేదని పేర్కొంది.

## పశ్చిమ వైసీపీలో గ్రూపుల గోల

ఏలూరు, ఏప్రిల్ 8(శ్రీచక్ర) , ఏపీలో ఓటమి తర్వాత వైసీపీలో గ్రూపు రాజకీయాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయంట. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీని వీడి కూటమిలోకి చేరడంతో..అదే బాటలో మరికొంత మంది పయనించేందుకు రెడీగా ఉన్నారంట. తాజాగా ఏలూరు జంపింగ్ పాలిటిక్స్ తెరమీదకు వచ్చాయి.. ఇప్పటికే మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని వైసీపీని వీడి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే.అయితే ఆయన కంటే ముందే మేయర్ కార్పొరేటర్లు ఇంకా ఎందరో కీలక నేతలు పార్టీని వీడడంతో జిల్లాలో ఫ్యాన్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందట. ఇంత జరుగుతున్నా పార్టీ అధిష్టానం మాత్రం ఆందోళన చెందకుండా గతంలో ఆళ్ళనానికి కీలక అనుచరుడుగా ఉన్న మామిళ్ళపల్లి జయప్రకాష్ అలియాస్ జేపీకి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను కట్టబెట్టింది. జేపీ కూడా ఏలూరులో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.వరకు బాగానే ఉన్నా జేపీ..ఆళ్ళ నాని అనుచరుడు కావడంతో ఇక్కడే అసలు సమస్య మొదలైందట. ఆళ్లనానికి సన్నిహితంగా ఉంది ఎవరు..? తమకు అడ్డుగా ఉన్నవాళ్లు ఎవరు? పార్టీకి అవసరంలేని వారు ఎవరు అంటూ ఒక్కొక్కరిని పార్టీకి దూరం చేస్తున్నారంట వైసీపీలో ఉన్న కొందరు నేతలు. అసలే అధికారం లేక తీవ్ర నిరాశలో ఉన్న క్యాడర్ ఇప్పుడు కొత్త నేతల రాకతో మరింత కుంగిపోతున్నారని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారట.వైసీపీలో ఈ గ్రూపు రాజకీయాలతో కీలక మహిళ నేత, మాజీ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి కూడా తీవ్ర సంతృప్తిలో ఉన్నారట. కాంగ్రెస్ పార్టీలో ఆళ్ళ నానితో పాటే ఉంటూ ఆ తర్వాత వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరించిన యాదవ సామాజిక వర్గానికి ప్రతినిధిగా ఉన్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని ఇటీవల వైసీపీ అధిష్టానం సస్పెండ్ చేసింది.అయితే ఈ సస్పెన్షన్ వెనకున్నది ఎవరు..? ఆమెను పార్టీ అధిష్టానానికి దూరం చేసిందెవరు? అనే ప్రశ్నలు ఇప్పుడు ఏలూరులో పొలిటికల్ చర్చకు దారితీశాయట. ఆమెను పార్టీకి దూరం చేయడానికి కారణం గ్రూపు రాజకీయాలేననే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.కొత్త నియోజకవర్గ ఇంచార్జిగా జేపీకి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనపై కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని..తనను పార్టీకి దూరం చేసే ప్రయత్నాలు చేశారని కార్యకర్తల దగ్గర శ్రీలక్షి ఆవేదన వెల్లగక్కారట.. పార్టీలో తనకు కీలక పదవి వచ్చే సమయంలోనే ఇవన్నీ జరిగాయని.. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతుంటే సస్పెండ్ చేయడమేంటని శ్రీలక్ష్మి కొంత ఆగ్రహంగా ఉన్నారంట. ఇదిలా ఉంటే శ్రీలక్ష్మిపై యాక్షన్ ఎపిసోడ్ వెనుక ఓ మాజీ మంత్రి ఉన్నారనే చర్చ కూడా లోకల్‌గా నడుస్తోంది.మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు.. తణుకు అసెంబ్లీ నియోజకవర్గానికి గుడ్ బై చెప్పి తిరిగి ఏలూరు వచ్చేందుకు వేసుకుంటున్న ప్రణాళికల్లో భాగంగానే ఆయన సామాజిక వర్గానికి చెందిన పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని పార్టీకి దూరం చేశారని ఓ వర్గం గట్టిగా నమ్ముతుందట.ఎందుకంటే గతంలో కాంగ్రెస్ పార్టీలో కూడా వీరిద్దరూ పనిచేసిన సందర్భాలు ఉ ఒడడం..అప్పుడు ఏం జరిగిందో గాని ఇప్పుడు మాత్రం వారి వల్ల వైసీపీకి నష్టం చేకూరే ప్రమాదం తలెత్తిందన్న చర్చ జరుగుతోందట. కాంగ్రెస్ హయాంలో ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా కారుమూరి నాగేశ్వరరావు పనిచేయడం, ఆ తర్వాత పక్కనే ఉన్న దెందులూరు అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఆయన పోటీ చేసి ఓడిపోయారు.మరోవైపు నరసాపురం పార్లమెంట్లో తణుకు అసెంబ్లీ నుంచి కూడా ఆయన పోటీ చేసి రెండుసార్లు విజయం సాధించడం?దాంతో జగన్ క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికల్లో కారుమూరి నాగేశ్వరావు మరోసారి పోటీ చేసి టిడిపి అభ్యర్థి ఆరమిల్లి రాధాకృష్ణపై ఓడిపోవడంతో ఇక తణుకులో తన భవిష్యత్తు కష్టమని, ఏలూరుకు తిరిగి వచ్చేందుకు కారుమూరి నాగేశ్వరరావు ప్లాన్ వేసుకుంటున్నారని సమాచారం.

## రాజధానికి మరో .4285 కోట్లు

విజయవాడ, ఏప్రిల్ 8,(శ్రీచక్ర) ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.4285 కోట్ల నిధులు విడుదల చేసింది. రాజధాని నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులు 25 శాతం విడుదల చేసింది. ఈ నిధులకు కేంద్రం వాటా రూ.750 కోట్లు కలిపి మొత్తం రూ.4285 కోట్లు ఇచ్చింది. అమరావతిలో పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 25 శాతం నిధులు అడ్వాన్స్‌గా ఇవ్వాలని సీఆర్డీఏ కేంద్రాన్ని కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా నిధులను విడుదల చేసింది.ప్రధాని మోదీ ఏపీ రాజధాని అమరావతిలో పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ ఏప్రిల్ మూడో వారంలో ఏపీకి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటన కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్రమానికి లక్షల్లో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తుంది. వెలగపూడి సచివాలయం సమీపంలో 250 ఎకరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పనులు ప్రారంభించారు. సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభాస్థలికి చేరుకునేందుకు మొత్తం 8 మార్గాలను గుర్తించారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. అమరావతి నగరాన్ని రోడ్డు, రైలు, వాయు మార్గాల ద్వారా నేరుగా అనుసంధానించేలా, అత్యధునిక పరిజ్ఞానంతో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. అమరావతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రైల్వేస్టేషన్‌ను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో దేశంలోకెల్లా అతిపెద్ద రైల్వేస్టేషన్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కోసం ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు సుమారు 1500 ఎకరాలు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.అమరావతి రైల్వేలైన్‌ను రెండు దశలుగా చేపట్టాలని కేంద్ర రైల్వేశాఖ ఇటీవల నిర్ణయించింది. మొత్తం 56.53 కి.మీ. రైల్వేలైన్‌లో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి 27 కి.మీ. లైన్‌ను మొదటి దశగా చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కోసం రెండు నెలల్లో టెండర్లను ఆహ్వానించనున్నారు. తొలి దశలోనే దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. మేర రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతారు. వచ్చే రెండు నెలల్లోగా భూసేకరణ పూర్తి చేయగలమని రైల్వే శాఖ ధీమా వ్యక్తం చేసింది. తొలిదశ పనుల కోసం సుమారు రూ.800 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. తాడికొండ మండలంలో రైల్వే లైన్ కోసం భూములిచ్చేందుకు కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో అక్కడ భూసేకరణ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది.అమరావతి రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో నగర శివారులో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. దేశంలోకెల్లా అతిపెద్ద మోడల్ రైల్వేస్టేషన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మించాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## క్షమాపణ చెప్పిన ఎమ్మెల్యే విరూపాక్షి

కర్నూలు(శ్రీచక్ర) ,కర్నూలు జిల్లా ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరూపాక్షి అత్యుత్సాహం ప్రదర్శించి అడ్డంగా బుక్కయ్యారు.శ్రీరామనవమి సందర్భంగా విరూపాక్ష స్వగ్రామం చిప్పగరలోని కొండావిధిలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి రాములోరి కల్యాణం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే హోదాలో విరూపాక్షి ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా విరూపాక్షి చేతికి వేద పండితులు మంగళసూత్రాన్ని ఇవ్వగా... ఎమ్మెల్యే స్వయంగా సీతమ్మ వారి మెడలో కట్టేశారు.అయితే దీనికి సంబంధించిన వీడియోల సోషల్ మీడియా వైరల్ కావడంతో హిందూ సంఘాల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఎమ్మెల్యే విరూపాక్ష వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి .దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఎమ్మెల్యే విరూపాక్ష స్పందించారు. మీడియా వేదికగా సంజాయిషీ ఇచ్చారు. తెలియక చేసిన తప్పు అని, పండితులు చెప్పిన ప్రకారం తాను చేశానని, ఉద్దేశపూర్వకంగా చేయలేదని చెప్పారు. సామాన్య భక్తుడిగానే గుడికి వచ్చారని, సీతారాముల కల్యాణం జరుగుతుండగా పండితుల సూచన మేరకు మాంగళ్యం సీతమ్మవారి మెడలో వేశానని సంజాయిషి ఇచ్చారు.ఇలా చేయడం తప్పేనని ఎమ్మెల్యే ఒప్పుకుంటూ క్షమాపణ చెబుతున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు.తన వల్ల పొరపాటు జరిగిందని...పొరపాటుకు చింతిస్తున్నానని, ఈ ఘటన ఎవరినైనా బాధ పెట్టి ఉంటే క్షమాపణలు చెబుతున్నానని ఆ వీడియోలో విరూపాక్షి చెప్పుకొచ్చారు. అయినా తాను కావాలని ఈ పని చేయలేదని, తన చేతికి మంగళసూత్రం ఇచ్చిన పండితులు చెబితేనే.. దానిని సీతమ్మ మెడలో వేశానంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

మచిలీపట్నం(శ్రీచక్ర) కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చినా నల్ల చట్టం వక్ఫ్ బోర్డు సవరణకుబిల్లుకు వ్యతిరేకంగా మచిలీపట్టణం ముస్లిం సమాజం నిరసన చేపట్టింది. వెంటనే బేషరతుగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున సుమారు 5000మందితో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో ముస్లిం సోదరులకు తోడుగా మేము వున్నాం అంటూ మద్దతుగా తెలుపుతూ హిందూ సోదరులు, క్రైస్తవ, దళిత సోదరులు పాల్గొన్నారువివిధర రాజకీయపార్టీలు మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమం లో పాల్గొని వాళ్ల సహాయాన్ని అందిస్తూ మీకు మద్దతుగా మేముంటాము అని భరోసా ఇచ్చారు

## యువకుడి అవయవ దానం

విశాఖపట్నం(శ్రీచక్ర) విశాఖలోని ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన 22 ఏళ్ల యువకుడు ఆశిష్ చువాల్సింగ్ అవయవదానం చేయడానికి అయన కుటుంబం అంగీకరించింది. ఒడిశాలో సునాబెడా గ్రామానికి చెందిన ఆశిష్ ప్రమాదవశాత్తు అస్వస్థతకు గురికావడంతో ఈనెల రెండో తేదీన విశాఖలో ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరాడు. వెంటిలేటర్ పై మూడు రోజులు చికిత్స పొందాడు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. బ్రెయిన్ డెడ్ ఐనట్లు వైద్యులు నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యులు ఆశిష్ అవయవాలు దానం చేసేందుకు ఒప్పుకున్నారు. ఈ యువకుడు గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, చిన్న ప్రేగు మరియు క్లోమం దానం చేశారు. దీంతో విశాఖపట్నంలోని వివిధ ప్రాంతాల్లో వాటి అవసరం వున్నవారికి పంపించారు. ఆసుపత్రి యాజమాన్యం , సిబ్బంది ఘనంగా తుదివీడ్కోలు పలికి , ఆయన ధాతృత్వం పదిమందికీ ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ముక్కోణపు వన్డే సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన..! ఈ నెల 27న శ్రీలంకతో తొలి మ్యాచ్ ఆడనున్న టీమిండియా

ఈ నెల చివరి నుంచి శ్రీలంక వేదికగా జరుగనున్న ముక్కోణపు వన్డే సిరీస్ కోసం బీసీసీఐ భారత మహిళా జట్టును ప్రకటించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తిరిగి జట్టుతో చేరింది. జనవరిలో ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌కు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే. ట్రై సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నది. ఈ ముక్కోణపు వన్డే సిరీస్ ఏప్రిల్ 27న మొదలుకానున్నది. చివరి మ్యాచ్ మే 11న జరుగుతుంది. భారత్, శ్రీలంకతో పాటు దక్షిణాఫ్రికా ఈ సిరీస్‌లో ఆడుతుంది. ఈ టోర్నీ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. భారత జట్టు ఏప్రిల్ 27న శ్రీలంకతో తన తొలి మ్యాచ్ ఆడుతుంది. మూడు జట్లు ఒక్కొక్కటి నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాయి. తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. అన్ని మ్యాచులు కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలోనే జరుగన్నాయి. ఫాస్ట్ బౌలర్లు రేణుకా సింగ్ ఠాకూర్, టిటాస్ సాధు గాయపడ్డారు. దాంతో వారిని ఎంపిక చేయలేదు. కశ్వి గౌతమ్, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్‌కి జట్టులో చోటు దక్కింది. ఈ ముగ్గురికి తొలిసారిగా జాతీయ జట్టులోకి చోటు దక్కింది.జట్టులోకి ముగ్గురు కొత్త ముఖాలు..జాతీయ జట్టులోకి తొలిసారిగా ముగ్గురు యువ ప్లేయర్స్‌కు చోటు దక్కింది. 21 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ కశ్వి గౌతమ్ తొలిసారిగా జాతీయ జట్టుకు ఎంపికైంది. ఆమె ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో అద్భుతంగా రాణించడంతో ట్రై సిరీస్‌కు ఎంపిక చేశారు. టోర్నమెంట్‌లో తొమ్మిది మ్యాచ్‌ల్లో మొత్తం 11 వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో తొలిసారి భారత జట్టులో ఛాన్స్ ఆడే అవకాశం దక్కింది. 20 ఏళ్ల శ్రీ చరణి ఎడమచేతి వాటం స్పిన్నర్. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆమె రెండు మ్యాచ్‌లు ఆడి నాలుగు వికెట్లు తీసింది. మరో ఎడమచేతి వాటం స్పిన్నర్ శుచి సీనియర్ ఉమెన్స్ వన్డే ట్రోఫీ టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్. ఆమె తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 3.48 ఎకానమీ రేటుతో 18 వికెట్లు పడగొట్టింది. ఆమె ప్రాతినిధ్యం వహించిన మధ్యప్రదేశ్ జట్టు ట్రోఫీని గెలిచింది. శుచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచింది.భారత్ ఐర్లాండ్‌తో జరిగిన చివరి వన్డే సిరీస్‌ను 3-0తో గెలుచుకుంది. హర్మన్‌ప్రీత్ ఈ సిరీస్‌కు దూరమైంది. ఆమె గైర్హాజరీలో స్మృతి మంధాన కెప్టెన్‌గా, దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించింది. డిసెంబర్ 2024లో వెస్టిండీస్‌తో జరిగిన స్వదేశీ సిరీస్ సమయంలో హర్మన్‌ప్రీత్ మోకాలి గాయంతో ఇబ్బందిపడింది. అంతకుముందు 2024 అక్టోబర్‌లో మహిళల టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మెడకు గాయమైన విషయం తెలిసిందే. హర్మన్‌ప్రీత్ గత నెలలో మహిళల ప్రీమియర్ లీగ్‌తో మళ్లీ మైదానంలోకి వచ్చింది. ఆమె నాయకత్వంలో ముంబయి ఇండియన్స్ టైటిల్ గెలుచుకుంది. ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఫాస్ట్ బౌలర్ రేణుకకు కూడా విశ్రాంతి ఇచ్చారు. డిసెంబర్ 2024లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డేలో ఆమె మూడు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు పడగొట్టింది. ఆమె కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతోంది.హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి కౌర్, అమన్‌జోత్ కౌర్, కాశ్వి గౌతమ్, స్నేహ రాణా, అరుంధతి రెడ్డి, తేజల్ హసాబినీస్, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ.

## ముక్కోణపు వన్డే సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

భారత మహిళా క్రికెట్ జట్టు తన తదుపరి లక్ష్యం వైపు ముందుకు సాగుతోంది. భారత్ ఏప్రిల్ 27 నుంచి శ్రీలంకలో వన్డే ముక్కోణపు సిరీస్ ఆడనుంది. ఈ ట్రై సిరీస్ ఆతిథ్య శ్రీలంక, దక్షిణాఫ్రికా, భారత మహిళల జట్ల మధ్య జరగనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. భారత మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ మరోసారి కెప్టెన్ గా ఎంపికైంది. స్మృతి మంధాన వైస్ కెప్టెన్ గా వ్యవహరించనుంది. ఈ సిరీస్ లో భాగంగా మొదటి మ్యాచ్ లో శ్రీలంక భారత మహిళల జట్లు తలపడనున్నాయి. అలాగే రెండో మ్యాచ్ లో దక్షిణాఫ్రికా జట్టుతో తలపడనుంది. మొత్తం 6 మ్యాచ్ లు జరగనుండగా.. ఆరు మ్యాచ్ ల తర్వాత టాప్ 2లో ఉన్న జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ మే 11న కొలంబో వేదికగా జరగనుంది.ఏప్రిల్ 8న శ్రీలంక, దక్షిణాఫ్రికాతో జరిగే ముక్కోణపు సిరీస్ కోసం భారత మహిళా జట్టును ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టులో యువ ఆటగాళ్లకు అవకాశం లభించింది. ముగ్గురు యువ ఆటగాళ్లు కేశ్వీ గౌతమ్, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్ మొదటిసారి అంతర్జాతీయ జట్టులో స్థానం పొందారు. సెలక్షన్ కమిటీ రేణుకా సింగ్ ఠాకూర్, టిటాస్ సాధులను కూడా ఎంపిక చేసింది. కానీ ప్రస్తుతం వారు గాయాల నుంచి పూర్తిగా కోలుకోలేదు.భారత మహిళల జట్టులో షఫాలీ వర్మకు స్థానం లభించలేదు. 2024 టీ20 ప్రపంచ కప్‌లో ఆమె విఫలం కావడంతో జట్టులో చోటు దక్కించుకోవడంలో విఫలమవుతోంది. డబ్ల్యూపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున, దేశవాలీ క్రికెట్ లో షఫాలి బ్యాట్ తో అద్భుతంగా రాణించింది. కానీ ఆమెను మళ్లీ విస్మరించారు. 2025 డబ్ల్యూపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున 9 మ్యాచ్ ల్లో 304 పరుగులు చేసింది.హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్ ), యాస్తికా భాటియా (డబ్ల్యుకే), దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, కేశ్వీ గౌతమ్, స్నేహ రాణా, అరుంధతీ రెడ్డి, తేజల్ హసాబినీస్, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్.




## కోహ్లీ కాదు.. అతని వల్లే ఆర్‌సీబీకి విజయాలు: సునీల్ గవాస్కర్

ఐపీఎల్ టైటిల్ గెలవాలంటే ఏం చేయాలో 17 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి తెలిసొచ్చిందని టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. కెప్టెన్‌గా రజత్ పటీదార్ ఆకట్టుకుంటున్నాడని కొనియాడాడు. అతని కూల్ కెప్టెన్సీతో ఆర్‌సీబీకి వరుస విజయాలు దక్కాయని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌ల్లో 3 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో టాప్-4లో కొనసాగుతోంది.జియో హాట్‌స్టార్ ఎక్స్‌పర్ట్‌గా వ్యవహరిస్తున్న సునీల్ గవాస్కర్.. ఈ మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీతో పాటు రజత్ పటీదార్, కృనాల్ పాండ్యాలు అద్భుత ప్రదర్శన కనబర్చారని కొనియాడాడు. ఈ సందర్భంగా గవాస్కర్.. కోహ్లీ, రజత్ పటీదార్ కెప్టెన్సీ మధ్య ఉన్న వ్యత్యాసం ఏంటో విశ్లేషించాడు.'రజత్ పటీదార్ చాలా రిలాక్స్‌గా కెప్టెన్సీ చేస్తున్నాడు. గత 17 ఏళ్లుగా ఆర్‌సీబీ ఒక్క టైటిల్ లేకుండా కొనసాగుతోంది. ఇప్పుడు ఆర్‌సీబీకి టైటిల్ గెలవాలంటే ఏం చేయాలో బాగా అర్థమైంది. ప్రశాంతంగా ఉంటూ రజత్ పటీదార్ జట్టును నడిపిస్తున్నాడు. రజత్ పటీదార్ చాలా కూల్ కెప్టెన్. ఈ విషయంలో కోహ్లీ కాస్త దూకుడుగా ఉండేవాడు. ఈ సారి ఇతర ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకొని జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.ఆటగాళ్లకు టీమ్ మేనేజ్‌మెంట్ మద్దతు కూడా చాలానే ఉంది. గత సీజన్‌తో పోలిస్తే విరాట్ కోహ్లీ ఆట తీరులో చాలా మార్పు కనబడుతోంది. లాఫ్టెడ్ షాట్లు కొడుతుండటంతో కోహ్లీ మరింత ప్రమాదకరంగా కనిపిస్తున్నాడు.




తొలి బంతి నుంచే భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. దినేశ్ కార్తీక్ మెంటార్‌గా ఉంటూ యువ క్రికెటర్లతో నిరంతరం మాట్లాడుతూ వారిలో ఉత్సాహం నింపడం అద్భుతం. ఇలాంటి వాతావరణం ఉండటం కెప్టెన్‌గా రజత్ పటీదార్ పని సులువు అవుతోంది.కృనాల్ పాండ్యా చాలా తెలివైన బౌలర్. మైదానంలో అతను చాలా చురుకుగా ఉంటాడు. చిన్న చిన్న లోపాలను కూడా అతనికి అనుకూలంగా మార్చుకుంటాడు. వాస్తవానికి అతనిలో లోపాలు ఎక్కువగా ఉండవు. అతను మంచి బ్యాటర్.. కృనాల్ బౌలింగ్ చూస్తుంటే నాకు వినూ మన్కడ్ గుర్తొస్తాడు. మన్కడ్ కూడా బంతిని పెద్దగా టర్న్ చేసేవాడు కాదు. కానీ అతని బౌలింగ్‌లో వైవిధ్యం ఉండేది.లైన్ అండ్ లెంగ్త్, పేస్‌లో మార్పులు చేసేవాడు. అప్పుడప్పుడు బౌన్స్, హై ఫుల్‌టాస్, బీమర్‌లతో బ్యాటర్లను ఇబ్బంది పెట్టేవాడు. కృనాల్ పాండ్యాలో కూడా అలాంటి వైవిధ్యమే ఉంది. ఇలాంటి బౌలర్‌కు ఆఖరి ఓవర్ ఇవ్వడం నాకు ఆశ్చర్యంగా అనిపించలేదు. అతనిపై కెప్టెన్‌కు అలాంటి నమ్మకం ఉంది.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## కోల్‌కతాకు బ్రేకిచ్చిన హర్షిత్.. హాఫ్‌సెంచరీతో విరుచుకుపడిన మార్ష్



లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్ షాన్ మార్ష్(52) మరో హాఫ్ సెంచరీ కొట్టాడు. హర్షిత్ రానా వేసిన 11వ ఓవర్లో బౌండరీతో ఫిఫ్టీ సాధించాడు. ఇదే ఓవర్ రెండో బంతికి ఎడెన్ మర్క్‌రమ్(47) ఔటయ్యాడు. బౌండరీతో అర్ధ శతకానికి చేరువైన అతడు..పెద్ద షాట్‌కు పోయి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దాంతో, లక్నో 99 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ప్రస్తుతం మార్ష్కు అండగా నికోలస్ పూరన్(2) క్రీజులో ఉన్నాడు. 11 ఓవర్లకు స్కోర్.. 106-1.ఈడెన్ గార్డెన్స్‌లో టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్లు షాన్ మార్ష్(52), ఎడెన్ మర్క్‌రమ్(47)లు శుభారంభం ఇచ్చారు. కోల్‌కతా బౌలింగ్ దళాన్ని చీల్చిచెండాడిన వీళ్లు పవర్ ప్లేలో 59 రన్స్ పిండుకున్నారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీసేందుకు అజింక్య రహానే ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. అయితే.. 11వ ఓవర్లో హర్షిత్ రానా సూపర్ డెలివరీతో మర్క్‌రమ్‌ను బోల్డ్ చేసి కోల్‌కతాను బ్రేకిచ్చాడు.

## కంకషన్ తట్టుకోలేక రిటైర్మెంట్ ప్రకటించిన 27 ఏళ్ల ఆసీస్ బ్యాటర్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా మాజీ టెస్టు ప్లేయర్ విల్ పుకోవిస్కీఅంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే కంకషన్ వల్ల అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు తెలుస్తోంది. క్రికెట్ నిపుణులు ఇచ్చిన సలహా మేరకు అతను డిసిషన్ తీసుకున్నాడు. పలుమార్లు పుకోవిస్కీ తలకు బంతి తగిలింది. దీంతో అతను ప్రతిసారి కంకషన్‌కు లోనయ్యాడు. వాస్తవానికి విల్ పుకోవిస్కీ.. ఇండియాపై టెస్టు సిరీస్‌లో అరంగేట్రం చేశాడు. 2021లో అతను ఇండియా సిరీస్‌లో ఓ టెస్టు మ్యాచ్ ఆడాడు. మళ్లీ మళ్లీ కంకషన్ పరిస్థితులు తలెత్తడం వల్లే రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు ఆ 27 ఏళ్ల బ్యాటర్ చెప్పాడు.తాజాగా గత ఏడాది మార్చిలో షీఫీల్డ్ షీల్డ్ టోర్నీలోనూ అతని హెల్మెట్‌కు బంతి తగిలింది. అప్పటి నుంచి అతను క్రికెట్‌కు దూరం అయ్యాడు. సమ్మర్ సీజన్‌లో అతను ఆడలేకపోయాడు. ఆ తర్వాత లీసెస్టర్‌షైర్‌తో ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకోవాల్సి వచ్చింది. కంకషన్ నుంచి కోలుకోవాలనుకున్నా, కానీ ఆ పరిస్థితులు మెరుగవ్వడం లేదని, అందుకే ఏ స్థాయిలోనూ క్రికెట్ ఆడవద్దు అని డిసైడ్ అయినట్లు చెప్పాడు. క్రికెట్ నుంచి రిటైర్ కావాలని గతేడాది ఓ మెడికల్ ప్యానల్ పుకోవిస్కీకి సూచన చేసింది.పుకోవిస్కీ 36 ఫస్ట్ క్లాస్ క్రికెట్ మ్యాచ్‌లు ఆడాడు. వాటిల్లో అతను ఏడు సెంచరీలు, 9 ఫిఫ్టీలు చేశాడు. ఇండియాతో ఆడిన సిడ్నీ టెస్టులో అతను 62, 10 రన్స్ చేశాడు. మెల్‌బోర్న్ ప్రీమియర్ క్రికెట్ జట్టుకు హెడ్‌కోచ్‌గా చేయనున్నట్లు పుకోవిస్కీ తెలిపారు.

## రోహిత్ శర్మకు ప్రత్యేక గౌరవం

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, ముంబై క్రికెట్ అసోసియేషన్ కౌన్సిల్ సమావేశంలో రోహిత్ శర్మ పేరు మీద ఒక స్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ముంబైలోని వాంఖడే స్టేడియంలో రోహిత్ శర్మ పేరు మీద ఒక స్టాండ్ ను మనం చూడవచ్చు.ఐపీఎల్‌లో పాల్గొంటున్న రోహిత్ శర్మ.. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ లలో ప్రత్యేకంగా ఏమి చేయలేదు. రోహిత్ సీఎస్కేపై పరుగులు ఏమీ చేయలేదు. సున్న పరుగులకే ఔటయ్యాడు. తర్వాత గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన రెండో మ్యాచ్ లో రోహిత్ 8 పరుగులు చేయగా.. కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి 13 పరుగులు వచ్చాయి. ఆర్సీబీతో జరిగిన చివరి మ్యాచ్ లో కేవలం 17 పరుగులు మాత్రమే చేశాడు. అయితే ఇప్పుడు రోహిత్ తన పేలవమైన ఫామ్ మధ్యే ప్రత్యేక గౌరవం పొందుతాడని భావిస్తున్నారు.భారత జట్టు తరపు రోహిత్ శర్మ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఎంఎస్ ధోని తర్వాత భారత జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ భారత తరఫున టీ20 ప్రపంచ కప్ 2024ను గెలుచుకున్నాడు. దీని తర్వాత రోహిత్ శర్మ నేతృత్వంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ను గెలుచుకుంది. కాగా.. ఎంఎస్ ధోని కెప్టెన్‌గా భారత్ తరపున 3 ఐసీసీ ట్రోఫీలను గెలుచుకున్నాడు. ధోని కెప్టెన్సీలో 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ గెలుచుకుంది. ఈ క్రమంలో భారత జట్టు రెండో అత్యంత విజయవంతమైన కెప్టెన్ గా రోహిత్ శర్మ నిలిచాడు.




# టైం లేదా.. వ్యాయామం చేయలేకపోతున్నారా.. అయితే నిల్చున్నా చాలు!

వ్యాయామ ప్రాధాన్య ప్రతి ఒక్కరికి తెలిసే ఉంటుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు. ఉదయం లేదా సాయంత్రం చెమట పట్టేంత వరకు వ్యాయామం చేయాలని చాలా మంది సూచిస్తుంటారు. దీని వల్ల ఒంట్లోని కేలరీలు బర్న్ అవుతాయి. అయితే కేవలం నిల్చుని వ్యాయామం చేయడం గురించి మీరెప్పుడైనా విన్నారా.. నిలబడి చెమటలు కక్కారా.. నిలబడటం వల్ల కూడా అనేక లాభాలు ఉన్నాయని అంటున్నారు వైద్యులు. నిలబడితే కొవ్వు కరుగుతుంది మీరు కూర్చున్నప్పుడు, మీ శరీరం యొక్క జీవక్రియ మందగిస్తుంది. దీనికి విరుద్ధంగా, కేవలం నిలబడి మీ ఒంట్లోని అనవసర కొవ్వును కరిగించుకోవచ్చు. మీరు నిలబడి ఉన్నప్పుడు, మీ శరీరం కొవ్వును కరిగిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.



మీరు కూర్చున్నప్పుడు కొవ్వు పేరుకుపోతుంది. కొవ్వు కరిగి పోవడానికి కారణం అయ్యే కండరాల రక్తనాళాల్లోని ఎంజైమ్‌లు నిలబడని??గంటల్లోనే ఆపివేయబడతాయని పరిశోధకులు చెబుతున్నారు. వ్యాధులను నివారిస్తుంది యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, నిలబడి ఉండటం వల్ల కొలెస్ట్రాల్ కరుగుతుంది. రక్తంలో చక్కెర మరియు కొవ్వు స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. 800 మంది పాల్గొన్న అధ్యయనంలో, ప్రతి రోజూ రెండు అదనపు గంటలు నిలబడటం ద్వారా, పాల్గొనేవారు వారి రక్తంలో చక్కెర స్థాయిలను 2 శాతం మరియు కొవ్వు స్థాయిలను 11 శాతం తగ్గించినట్లు గుర్తించారు. నిలబడితేనే కేలరీలు కరిగిపోతాయా? నిలబడటం చాలా సింపుల్ పని. చాలా సులభంగా చేసే పని. ఈజీగా చేసే పని వల్ల కేలరీలు ఎలా కరిగిపోతాయి అనే డౌట్ రావడం సాధారణమే. మీకూ ఆ అనుమానం వచ్చిందంటే.. ఒకసారి నిలబడి చూడండి. కొద్ది సేపు అదే పొజిషన్ లో ఉండండి. కాసేపయ్యాక కాళ్లు నొప్పి పెడతాయి. కాళ్లు, పొత్తి కడుపు, తొడ కండరాలు వ్యాయామం చేస్తున్న భావన కలుగుతుంది. కూర్చోవడం కంటే కూడా నిల్చోవడం వల్ల కేలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. స్టాండింగ్ లబ వాకింగ్ నిలబడితేనే కేలరీలు ఖర్చు అవుతాయనుకుంటే ఇక నడక ఏమవసరం లేదని.. వాకింగ్ ను మానేసి ఒకే చోట నిలబడతామని అనుకోవడం తప్పే అవుతుంది. కూర్చోవడం కంటే నిలబడటం మంచి అలవాటు అయినప్పటికీ, నిలబడటం కంటే నడక మరింత మంచిదని గుర్తించాలి. సగటు వయోజన వ్యక్తికి, కూర్చున్నప్పుడు ఒక గంటలో నిలబడి 190 కేలరీలు బర్న్ చేస్తుంది మరియు కొవ్వు నిల్వకు కూడా దోహదపడుతుంది. మరోవైపు, నడక ఒకే సమయంలో 320 కేలరీలు వరకు బర్న్ చేయవచ్చు. అయితే, మీకు నడక ఎల్లప్పుడూ సాధ్యం కాకపోవచ్చు. అలాంటి సమయంలో నిల్చోవడం ఉత్తమం. మీరు మీ సీటు నుండి ఎన్ని సార్లు లేస్తారు? మీరు కూర్చోవాల్సిన పనిని కలిగి ఉన్నట్లయితే, కూర్చున్న ప్రతి 30 నిమిషాలకు, మీరు తప్పనిసరిగా 10 నిమిషాలు నిలబడాలని సిఫార్సు చేస్తున్నారు వైద్యులు. కాబట్టి, మీకు ఎనిమిది గంటల షిఫ్ట్ ఉందని అనుకుంటే.. దానికి మీరు ప్రతి రోజూ 16 సార్లు నిలబడాల్సి ఉంటుంది. దీని ఆరోగ్యకరమైనదని వైద్యులు చెబుతున్నారు. మరేం చేయాలి? × మీ కార్యాలయంలో స్టాండింగ్ డెస్క్ కోసం చూడండి మరియు మీ షిఫ్ట్‌లో కనీసం రెండు గంటలు నిలబడి పని చేయండి. × నడవండి మరియు మాట్లాడండి. మీరు కాన్ఫరెన్స్ కాల్స్‌లో ఉన్నట్లయితే, హెడ్ సెట్ ని తీసుకొని నిలబడి మాట్లాడండి. మీరు కాల్ తీసుకునేటప్పుడు చుట్టూ తిరుగుతుంటే ఇంకా మంచిది.ఇది చెడ్డ ఆలోచనగా అనిపించినప్పటికీ, మనస్సు వేరే చోట ఉన్నప్పుడు మీ శరీరం మరింత మండేలా  అది మీకు మరింత నిలబడాలని గుర్తు చేస్తుంది. మీకు సమయం లేకపోతే ఇలా వ్యాయామం చేయండి 1. నడక లేదా సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వండి మీ పని లేదా పాఠశాల దూరంగా ఉంటే మరియు మీరు ప్రజా రవాణాలో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం ఉన్నట్లయితే మీరు నడవడానికి లేదా సైకిల్ తొక్కే అవకాశం చాలా అరుదుగా ఉంటుందని మీరు భావించవచ్చు. మీరు ఉదయం పూట అలా చేయలేక పోయినప్పటికీ, మీరు మొత్తం మార్గంలో నడవలేకపోయినా, మీ ఇంటికి వెళ్లే కొంత భాగాన్ని నడవడానికి కనీసం రోజుకు ఒక్కసారైనా ప్రయత్నించండి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌తో నడకను కలపడం ద్వారా మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా తీసుకోకుండానే వ్యాయామాన్ని మీ దినచర్యలోకి తీసుకురావచ్చు.

# కండ్లు మసకబారుతున్నాయా? అయితే ఈ వ్యాధి కావచ్చు..!



గత కొన్ని దశాబ్దాలుగా డయాబెటిస్ వ్యాధి చాప కింది నీరులా మనల్ని చుట్టేస్తున్నది. రక్తంలోని చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా పెరిగిపోతూ ఇబ్బంది పెట్టే ఈ సమస్య వల్ల.. శరీరంలోని వివిధ అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఇన్సులిన్ తక్కువగా విడుదలవడం.. తద్వారా రక్తంలోని చక్కెర స్థాయిలు అలాగే పెరిగిపోతూ ఉండడం ఈ సమస్యకు ముఖ్య కారణమని వైద్యులు చెప్తున్నారు. ఒకసారి షుగర్ కనిపిస్తే దాన్ని పూర్తిగా తగ్గించే మార్గం లేదు. అదుపులో ఉంచుకోవడానికి జీవనశైలిని మార్చుకోవడం మాత్రం చేయాల్సి ఉంటుంది.డయాబెటిస్ సమస్య ఉన్నవారిలో కంటి చూపు మందగించే అవకాశాలు ఉంటాయి. కొన్నికొన్నిసార్లు వివిధ వస్తువుల రూపాలను కనిపెట్టడం కూడా చేయలేకపోతారు. మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అందుకని చక్కెర వ్యాధితో బాధపడుతున్న మహిళలు.. వారి కండ్లపై కన్నేసి ఉంచడం చాలా అవసరం. డయాబెటిస్1, టైప్-2 కలిగిఉన్న దాదాపు 25 శాతం మందిలో రక్తంలో అధిక చక్కెరల స్థాయితో పాటు కంటి సమస్యలు కనిపిస్తాయి. రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించలేకపోవడంతో అది కంటి వెనుక ఉండే సన్నటి రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది. తద్వారా కంటి చూపు పూర్తిగా పోయే అవకాశాలు ఉంటాయి. అందుకని డయాబెటిస్ ఉన్నవారు కంటిపై ఎక్కువ శ్రద్ధ చూపడం అవసరం.డయాబెటిస్ ఉన్నవారికి డయాబెటిక్ రెటినోపతి కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి. డయాబెటిక్ రెటినోపతి కారణంగా డయాబెటిక్ మాక్యులర్ ఎడీమా, కంటిశుక్లం, గ్లాకోమా వంటి కంటి సమస్యలు వస్తాయి. డయాబెటిక్ మాక్యులర్ ఎడీమా, డయాబెటిక్ రెటినోపతి అనేవి డయాబెటిస్ ఉన్నవారిలో అంధత్వానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. కొందరిలో కంటి చూపు సమస్యలు పైకి కనిపించవచ్చు. మరికొందరిలో కనిపించవు. అలా కనిపించనంత మాత్రాని డయాబెటిస్ వ్యాధి కంటిపై ఎలాంటి ప్రభావం చూపదని అనుకోవద్దు.డయాబెటిక్ ఐ ఉన్నవారిలో సాధారణంగా.. చూపు మసక బారటం, రంగులను గుర్తించడంలో ఇబ్బంది, చూపుపై చుక్కలు, తీగలు వేలాడుతున్న అనుభూతి కలగడం, తక్కువ వెలుతురులో చూడటం ఇబ్బందికరంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సమస్యలు కనిపించగానే వెంటనే కంటి వైద్యుడ్ని సంప్రదించి చికిత్స తీసుకోవడం అవసరం అని గుర్తించాలి. లేనట్లయితే, కంటి సమస్యలు మరింత ఎక్కువై కంటి చూపు పోయే ప్రమాదం ఉంటుంది.

డయాబెటిక్ ఐ ఎవరిలో ఎక్కువ..రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించలేకపోవడం వల్ల అది కండ్లను ప్రభావితం చేస్తుంది. ఎక్కువ కాలం మధుమేహం ఉన్న వ్యక్తులు, డయాబెటిస్ లక్షణాలు ఉన్న గర్భిణీలు, దీర్ఘకాలంపాటు రక్తంలో గ్లూకోజ్‌ను అదుపుచేయని వారు, రక్తంలో అధిక కొలెస్ట్రాల్ కలిగి ఉన్నవారు, అధిక రక్తపోటు ఉన్నవారిలో డయాబెటిక్ ఐ కనిపిస్తుంది. అలాగే, సిగరెట్ స్మోకింగ్ చేసేవారిలో, ఊబకాయులు కూడా డయాబెటిక్ ఐ కి గురయ్యే ప్రమాదం ఉన్నది. ఇది మన జీవన నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుంది. మధుమేహులు తప్పనిసరిగా రక్తంలో చక్కెరల స్థాయిలను నియంత్రించేలా చూసుకోవడం అవసరం.డయాబెటిక్ ఐ నిరోధనం ఎలా..? డయాబెటిస్‌తో బాధపడుతున్న వారు రెగ్యులర్‌గా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి వైద్యుడిని కలిసి ఏడాదికోసారి కంటి పూర్తి చెకప్ చేయించుకోవడం ఒక అలవాటుగా మార్చుకోవాలి. డయాబెటిక్ ఐ ని తొలి దశలోనే గుర్తించడం ద్వారా తగిన మందుల వాడకంతో అదుపులో పెట్టుకోవచ్చు.కంటి వైద్యుడ్ని సంప్రదిస్తూనే కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు చేర్పులు చేసుకుంటూ ఉండాలి. తరచుగా బ్లడ్ గ్లూకోజ్ పరీక్షలు చేయించుకుంటూ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టుకోవాలి. తంబాకు తినడం, సిగరెడ్, బీడీ తాగడం మానుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి. ఏటా ఒక్కసారైనా పూర్తి కంటి పరీక్ష చేయించుకోవాలి. ఆకుపచ్చ కూరగాయలు, ఆకుకూరలు, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి.క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపులో పెట్టుకోవడం ద్వారా మధుమేహం ఉన్నవారు కంటి సమస్యలను దూరం చేసుకోవచ్చు.

# పెరుగుతో కలిపి తినకూడని పదార్థాలు ఏవి? ఎందుకు?

। మనలో పెరుగంటే ఇష్టం లేనిది ఎవరికి? భోజనం ముగించే ముందు పెరుగన్నం కలుపుకుని తినడం తెలుగిళ్లల్లో సర్వ సాధారణం. కొందరు పెరుగును ఊరికే తింటుంటారు. లేదా లస్సీ రూపంలో, మజ్జిగ రూపంలో తీసుకుంటారు. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ మన జీర్ణశక్తిని మెరుగుపర్చి ఉష్ణాన్ని తగ్గిస్తాయి. అందుకే పెరుగు తింటే కడుపు చల్లగా ఉంటుంది అంటారు. అయినా పెరుగుతో కలిపి తినగూడని పదార్థాలు కొన్ని ఉన్నాయి.చాలామందికి పెరుగన్నంలో ఉల్లిగడ్డ ముక్కలను కలిపి తినడం అలవాటు ఉంటుంది. ఇలా పెరుగులో ఉల్లిపాయ ముక్కలు నంజుకుంటే టేస్ట్ ఎంత బాగుంటుందో.. ఆరోగ్యానికి డేంజర్ కూడా అంతే ఉంటుంది. అదేంటి అనుకుంటున్నారా? ఆయుర్వేదంలో దీనికి కారణం కూడా ఉంటుంది. అదేంటంటే.. పెరుగు శరీరంలో చల్లదనం పెంచుతుంది. అదే ఉల్లిగడ్డతో వేడి పెరుగుతుంది. కాబట్టి ఈ



రెండింటినీ కలిపి తింటే అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. దద్దుర్లు, తామర, సోరియాసిస్, గ్యాస్ట్రిక్, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.పెరుగు తిన్న వెంటనే మినపప్పుతో చేసిన, నూనెలో దేవిన లేదా వెన్న, నెయ్యి అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవద్దు. దీనివల్ల జీర్ణక్రియ మందగించి బద్ధకం కలుగుతుంది.పెరుగు, చేపలు కలిపి తినగూడదనేది పెద్దలు చెప్పిన మరో మంచిమాట. దీనికీ కారణం లేకపోలేదు. మాంసకృత్తులు అధికంగా ఉండే రెండు రకాల పదార్థాలు ఒకేసారి తినరాదని ఆయుర్వేదం చెప్తున్నది. ఈ రెండూ అధిక ప్రొటీన్లు కలిగినవే. కలిపి తింటే అజీర్ణంతోపాటు చర్మ సమస్యలు వస్తాయి.పెరుగుతో పాటు పాలను కలిపి కూడా తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అదేంటి మీకేమైనా పిచ్చా? పాల నుంచే పెరుగు వస్తుంది కదా.. రెండింటినీ కలిపి తింటే ఏమవుతుందని కోపమొస్తుంది కదూ.. కానీ ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. ఎందుకంటే.. పెరుగు పులిసింది.. కానీ పాలీ పులియనవి.. కాబట్టి ఈ రెండింటినీ ఏకకాలంలో తీసుకుంటే.. ఎసిడిటీ, అతిసారం, కడుపునొప్పి, అజీర్తి వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.ఇక చివరగా మామిడి పండుతో పెరుగు తీసుకోవడం. ఇది వినడానికి, తినడానికి బాగుంటుంది.

# చీమలు, చెద పురుగులతో ఐస్‌క్రీమ్‌లు, పచ్చళ్లు.. మరెన్నో వెరైటీలు.. తింటే ఎన్నో లాభాలు !!

। పండించేవాళ్లు తక్కువ అవుతున్నారు. తినేవారి సంఖ్య పెరుగుతున్నది. వెరసి, ఆహారపు కొరత మనల్ని వెంటాడనున్నది. దీనికి ప్రత్యామ్నాయం ఏమిటి? తక్షణ సమాధానం.. కీటకాలే. కొందరు పాక నిపుణులు మన పూర్వీకులు ఆస్వాదించిన క్రిమి భోజనాన్ని వెలుగులోకి తెస్తున్నారు. కీటకాలతో కూరలు వండటం ఎలా? పచ్చళు పెట్టుకోవడం ఎలా? అంటూ కొత్త ప్రాజెక్టులు రూపొందిస్తున్నారు.నాలుగైదు దశాబ్దాల క్రితం.. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగినవారు కచ్చితంగా ఉసిళ్ల వేపుడు తినే ఉంటారు. నేటికీ ఏజెన్సీ జిల్లాల్లోని కోయ, గోండు, కొండరెడ్లు, సుగాలి, కోలం, నాయక్‌పోడ్, అంధ్ వంటి గిరిజన-ఆదివాసీ తెగలు చీమల్ని ఆహారంగా తింటాయి. జార్ఖండ్‌లోని కోడా ఆదివాసీలైతే ఆరేడు తరాలనుంచీ బెమౌట్ చీమలను ఆనందంగా ఆరగిస్తున్నారు. నిజానికి, చీమలు ఎంతో బల వర్ధకమైన ఆహారమని అంటున్నారు బెంగళూరుకు చెందిన తన్నా వోహ్రా. కీటకాల వంటకంపై తన బృందంతో కలిసి అధ్యయనం జరుపుతున్నారు తన్వా.రెండు



వేలకుపైగా..కీటకాలను తినే అలవాటు తరాల నుంచీ ఉంది. ప్రజల్లో ఆధునికత పెరిగేకొద్దీ కొన్నికొన్ని ఆహారాలు, అలవాట్లు దూరం అవుతున్నాయి. తేనెటీగలు, కందిరీగలు, చీమలు, మిడతలు, ఉప్పు మిడతలు, తూనీగలు, చెద పురుగులు వంటివాటిని ఒకప్పుడు లొట్టలేసుకొని తినేవారట. మన పూర్వీకుల మెనూలో రెండు వేలకుపైగా కీటకాలుండేవి. ప్రస్తుతం, ఆ సంఖ్య ఐదొందలకు పడిపోయింది. ఒడిశాలోని కొన్ని జిల్లాల్లో ఖర్జూర పురుగుల లార్వా నుంచి అద్భుతమైన వంటకాన్ని చేస్తారు. అస్సాంలో ఎర్రచీమల లార్వాతోనూ పచ్చళ్లు పెడతారు. మన దేశంలో దాదాపు 10 రాష్ట్రాలలో 300 పైచిలుకు కీటకాలను ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. వారిలో ఎక్కువమంది గిరిజన బిడ్డలే.ఇవీ ప్రయోజనాలుచీమలు, ఇతర తినగలిగే కీటకాల వంటల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటారు నిపుణులు. బస్తర్ ఆదివాసీలు వండుకొనే చీమల చట్నీలో, ఈత పురుగుల కూరలో పోషక విలువలు అపారం. వర్షాకాలంలో వచ్చే రోగాలను తట్టుకోవడానికి ఈ బలవర్ధక ఆహారం ఉపయోగపడుతుంది. ఛత్తీస్‌గఢ్ ఆదివాసీలు ఆరగించే 'చాప్ డా' అనే చీమల చట్నీ రోగ నిరోధక శక్తిని పెంచుతుందట. దీన్ని కార్పొరేట్ కంపెనీలు మార్కెట్‌లో అమ్ముతూ లాభాలు ఆర్జిస్తున్నాయి. చీమల పచ్చడి జ్వరం, జలుబు లాంటి అస్వస్థతలకు చక్కని మందులానూ పనిచేస్తుంది. ఎర్రచీమల్లో ఔషధ గుణాలు కలిగిన ఫార్మిక్ యాసిడ్, ప్రొటీన్లు, క్యాల్షియం ఉండటం వల్ల మలేరియా, కామెర్ల చికిత్సలో దీన్ని జోడిస్తారు. అయితే 'మిగతా కీటకాలతో పాటు చీమలలోనూ మానవ శరీరానికి హాని కలిగించే పదార్థం ఏదైనా ఉందా? అనే కోణంలోనూ పరిశోధన చేయాల్సి అవసరం ఉంది' అంటున్నారు తన్నా వోహ్రా. ఆ వైపుగానూ అధ్యయనానికి ఆమె సిద్ధం అవుతున్నారు. త్వరలోనే, ఇంకో సంచలన వార్త వింటామన్న మాట!టకాలను తినండి : ఐరాసఅధిక ప్రొటీన్ కలిగిలి కీటకాలను ఐక్య రాజ్య సమితి కూడా సిఫారసు చేస్తున్నది. ఈ నిర్ణయానికి కారణం ముంచుకొస్తున్న ఆహార కొరతే. ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం.. మనం నిరుపయోగంగా భావించే కీటకాలే ఆహార సంక్షోభం నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించబోతున్నాయి. 2023 చివరి నాటికి తినదగిన కీటకాల ప్రపంచ మార్కెట్ 2 బిలియన్ డాలర్లకు చేరుకోనుందని అంచనా. కీటకాలతో రకరకాల వంటకాలను వండి వడ్డిస్తున్నారు చేయి తిరిగిన షెఫ్‌లు. మావెరిక్ అనే వంట నిపుణుడు అయితే, బతికున్న చీమలతో రుచికరమైన ఐస్‌క్రీమ్ తయారు చేస్తాడు. అమెరికాలో ఉప్పు మిడతల ప్రొటీన్ బార్‌లు చాలా పాపులర్. బొద్దింకల పాలతో చేసిన ఆహారాలు కూడా కొన్ని దేశాల్లో ప్రత్యేకం.

# మనసులోని మాటలు వినేవారుంటే ఆనందం రెట్టింపు


ఇతరులతో పంచుకొంటే ఆనందం రెట్టింపు అవుతుంది. మనసులోని బాధను చెప్పుకొంటే సగానికి సగం తగ్గిపోతుంది. కాకపోతే, ఆ ఆనంద విషాదాలను ఓపిగ్గా, శ్రద్ధగా వినేందుకు ఓ శ్రోత దొరకాలి. అప్పుడే, మెదడు ఆరోగ్యం బాగుంటుందని తాజా అధ్యయనం నిర్ధారిస్తున్నది. యుక్త వయసు నుంచి వృద్ధాప్యం వరకూ.. అన్ని దశల్లోనూ ఊకొట్టేవాళ్లు దొరకడం అదృష్టమే. ఇంటర్నేషనల్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ నివేదికలో ఈ




ప్రస్తావన ఉంది. అందువల్ల, కుటుంబ సభ్యులు ఏ విషయం గురించి అయినా మాట్లాడుతున్నప్పుడు, మిగిలిన వారు శ్రద్ధగా ఆలకించాలని సలహా ఇస్తున్నారు. ఎన్‌వైయూ గ్రాస్‌మన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లోని న్యూరాలజీ ప్రొఫెసర్ జోయల్ శాలినాస్. దీనివల్ల వయసుతోపాటు వచ్చే అల్జీమర్స్‌నూ నివారించవచ్చుట.

# మీకు పల్లీలు తినే అలవాటు ఉందా? అయితే మీరు లక్కీ.. ఎందుకంటే..

తినే అలవాటు ఉందా? అయితే, రోజూ కొద్ది మోతాదులో తింటే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. పల్లీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ వ్యాధులు వచ్చే ఆస్కారం చాలా తక్కువని పరిశోధనల్లో తేలింది.అయితే, రోజూ సగటున ఎన్ని పల్లీలు తినాలి? అంటే, ఏ సమయంలోనైనా ఫర్వాలేదు కానీ.. 4-5 వేరు శెనగలు అంటే.. పది గింజల వరకే తినాలట. దీని వల్ల కెమికల్ స్ట్రోక్/కార్డియో వాస్క్యులర్ సమస్య దరిదాపుల్లోకి కూడా రాదని చెబుతున్నారు జపాన్‌లోని ఒసాకా యూనివర్సిటీకి చెందిన పరిశోధన బృందం సభ్యులు. పల్లీల్లో గుండెకు మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలోని మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, మినరల్స్, విటమిన్స్ వంటివి మంచి చేస్తాయి. అలాగే అధిక రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతాయని కూడా జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.






# అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. తెలుగు టీజర్ చూశారా?




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్.. ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రీసెంట్ గా పట్టుదల సినిమాతో థియేటర్లలో సందడి చేసిన ఆయన.. అనుకున్నంత స్థాయిలో హిట్ అందుకోలేకపోయారు. దీంతో ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీపై భారీ హోప్స్ పెట్టుకున్నారు టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఆ సినిమాకు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. సీనియర్ హీరోయిన్ త్రిష ఫిమేల్ లీడ్ రోల్ పోషించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్ 10న తెలుగు, తమిళ, హిందీలో రిలీజ్ కానుందీ మూవీ. అయితే సంక్రాంతికి సినిమా రిలీజ్ అవ్వాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు మేకర్స్ సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్.. సినిమా నుంచి టీజర్ తోపాటు సాంగ్స్ ను విడుదల చేశారు. రీసెంట్ గా తమిళ మూవీ వెర్షన్ ట్రైలర్ ను కూడా తీసుకొచ్చారు మేకర్స్. ఇప్పుడు తాజాగా తెలుగు ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రెండింగ్ మ్యూజిక్ తో గ్లింప్స్ స్టార్ట్ అవ్వగా.. అజిత్ క్రేజీగా కనిపించారు. ఆ తర్వాత వివిధ లుక్స్ లో ఆయన సందడి చేశారు. సినిమాలో విభిన్న పాత్రల్లో ఆయన కనిపించనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. త్రిష ఎవర్ గ్రీన్ గా ఉండగా.. క్యాస్టింగ్ మాత్రం భారీగా ఉందనే చెప్పాలి. ట్రైలర్ లో అజిత్ డైలాగ్స్ కొన్ని ఆకట్టుకుంటున్నాయి. 'చేతులు ఉంటాయి.. ముక్కు ఉంటుంది.. కళ్లు ఉంటాయి.. కానీ ఊపిరే..' 'హింస నా కొడుకు కోసం వదిలిపెట్టా.. కానీ నా కొడుక్కే కష్టం వస్తే ఊరుకోను' అంటూ చెప్పిన అజిత్ డైలాగ్స్ కొన్ని క్రేజీగా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కానీ ట్రైలర్ చూస్తుంటే రొటీన్ కమర్షియల్ యాంగిల్ కనిపిస్తుందని నెటిజన్లు చెబుతున్నారు. రెగ్యులర్ యాక్షన్ డోస్ అని అంటున్నారు. అక్కడకక్కడ యాక్షన్ సీన్స్ ఓకే కానీ ఓవరాల్ గా అంతగా లేదని కామెంట్లు పెడుతున్నారు. ట్రైలర్ లో వచ్చిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఓల్డ్ ఫార్మాట్ లో ఉందని అంటున్నారు. మరి గుడ్ బ్యాడ్ అగ్లీ తెలుగులో ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# మహేష్‌లా ఎన్టీఆర్ కూడా తప్పు చేశాడా?

ఒకరి కోసం రెడీ చేసిన భారీ ప్రాజెక్ట్‌లు చేతులు మారి మిగతా హీరోలకు బ్లాక్ బస్టర్లని అందించడమే కాకుండా సరికొత్త స్టార్ డమ్‌ని తెచ్చి పెట్టాయి. సూపర్ స్టార్ కృష్ణ చేయాల్సిన 'ఖైదీ' చివరికి మెగాస్టార్ చిరంజీవి చేతికి వెళ్లడం..ఆ సినిమాతో చిరు కెరీర్ బ్లాక్ బస్టర్‌ని దక్కించుకోవడమే కాకుండా సుప్రీమ్ హీరోగా మాస్ ఇమేజ్‌ని సొంతం చేసుకోవడం.. ఆ తరువాత హీరోగా టాలీవుడ్‌లో చక్రం తిప్పడం తెలిసిందే. అలా ఓ హీరో కోసం అనుకున్న కథలు చేతులు మారి బ్లాక్ బస్టర్లుగా మారినవి చాలనే ఉన్నాయి. అల్లు అర్జున్‌కు పాన్ ఇండియా క్రేజ్‌ని తెచ్చి పెట్టిన 'పుష్ప' మూవీని ముందు సుకుమార్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయాలనుకోవడం తెలిసిందే. స్టోరీ, హీరో క్యారెక్టరైజేషన్, హీరో వేషధారణ, లుంగీలో ఊరమాస్ గెటప్‌లో కనిపించడానికి ఇష్టపడని మహేష్ 'పుష్ప' ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేయడం..ఆ వెంటనే అదే ప్రాజెక్ట్‌ని అల్లు అర్జున్‌కు సుకుమార్ చెప్పి తెరకెక్కించడం..అది కాస్తా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌గా నిలవడం తెలిసిందే. రెండవ భాగం కూడా ఇటీవల విడుదలై వరల్డ్ వైడ్‌గా బ్లాక్ బస్టర్ గా నిలవడమే కాకుండా బన్నీకి తిరుగులేని గుర్తింపుని తెచ్చి పెట్టింది. అసలు విషయమేంటంటే దీంతో మహేష్ తప్పు చేశాడని, తను చేయాల్సిందని ఫ్యాన్స్ ఫీలయ్యారు. ఇప్పుడు 'పెద్ది' విషయంలోనూ ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేసి తప్పు చేశాడని ఫీలవడం ఖాయం అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. సాన బుచ్చిబాబు డైరెక్షన్‌లో 'పెద్ది' మూవీని రామ్ చరణ్ చేస్తున్న విషయం తెలిసిందే. శ్రీరామనవమి సందర్భంగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. చరణ్ మాస్ లుక్, ఉత్తరాంధ్ర యాస ఫ్యాన్స్‌ని సర్‌ప్రైజ్ చేయడమే కాకుండా పూనకాలు తెప్పించింది. గ్లింప్స్ రిలీజైన 24 గంటల్లోనే 30 మిలియన్ ప్లస్ వ్యూస్‌ని రాబట్టి రికార్డు సృష్టించింది. 18



గంటల్లోనే 'పెద్ది' ఈ ఫీట్‌ని సాధించడంతో మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా గ్లింప్స్‌కు లభిస్తున్న ఆదరణపై నెట్టింట చర్చ జరుగుతోంది. ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేసి తప్పు చేశాడని అంతా కామెంట్‌లు చేస్తున్నారు. ముందు ఈ ప్రాజెక్ట్‌ని దర్శకుడు బుచ్చిబాబు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో చేయాలనుకున్నారు. స్టోరీ కూడా నెరేట్ చేశారు.కానీ ఎందుకు ఎన్టీఆర్‌కు ఈ ప్రాజెక్ట్ నచ్చలేదు. తను తిరస్కరించడంతో ఇదే ప్రాజెక్ట్‌ని రామ్ చరణ్‌కు చెప్పడం, ఆయన వెంటనే అంగీకరించడంతో ఫైనల్‌గా 'పెద్ది' పట్టాలెక్కింది. వచ్చే ఏడాది మార్చి 27న అత్యంత భారీ స్థాయిలో రిలీజ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయాన్ని దక్కించుకుని భారీ వసూళ్లని రాబడితే 'పుష్ప' విషయంలో మహేష్‌లా 'పెద్ది' విషయంలో ఎన్టీఆర్ తప్పు చేసినట్టుగా భావించే అవకాశం ఉంది.

# బీచ్ లో విజయ్.. రష్మిక ఎక్కడని క్వశ్చన్స్.. ఇంకెప్పుడు చెప్తారో?

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కొంతకాలంగా రిలేషన్ షిప్ లో ఉన్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాతోపాటు సినీ వర్గాల్లో ఎప్పటికప్పుడు ఆ విషయంపై చర్చ జరుగుతూనే ఉంటుంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ కూడా లవ్ మ్యాటర్ పై క్లారిటీ ఇవ్వడం లేదు. కానీ నెటిజన్లు, ఫ్యాన్స్ అంతా ఫుల్ గా ఫిక్సయిపోయారు. ఎందుకంటే పండుగలన్నీ ఇద్దరూ కలిపి సెలబ్రేట్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. స్పెషల్ అకేషన్స్ కు వెకేషన్స్ కూడా ఎప్పటికప్పుడు వెళ్తున్నారు. కానీ కలిసి వెళ్తున్నట్టు చెప్పడం లేదు. పిక్స్ కూడా కలిసి





దిగినవి పెట్టడం లేదు. అయినా అందరికీ క్లియర్ గా తెలిసిపోతుంది. రీసెంట్ గా రష్మిక తన బర్త్ డే సందర్భంగా వెకేషన్ కు వెళ్లారు. బీచ్.. సాండ్.. సన్ సెట్స్.. అంటూ కొన్ని పిక్స్ ను షేర్ చేయగా.. అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు.. విజయ్ దేవరకొండ ఎక్కడ అని అంతా కామెంట్లు పెట్టారు. ఇంతలో విజయ్ రీసెంట్ గా బీచ్ లో దిగిన పిక్స్ ను షేర్ చేశారు. కాటన్ బ్యాగీ దుస్తుల్లో గుర్రంపై షికారు చేస్తూ కనిపించిన విజయ్ పిక్స్.. సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఇప్పుడు రష్మిక ఎక్కడ ఉంది బ్రో అని క్వశ్చన్ చేస్తున్నారు. అదే సమయంలో ఇద్దరూ కలిసే వెకేషన్ కు వెళ్లినట్లు తెలుస్తుందని.. బ్యాక్ గ్రౌండ్ సేమ్ ఒకేలా ఉందని కామెంట్లు పెడుతున్నారు. ఈసారి విడివిడిగా వెళ్లినట్లు తెలుస్తోంది. రష్మిక ఎయిర్ పోర్ట్ లో కనిపించిన ముందు రోజు.. విజయ్ విమానాశ్రయంలో కనిపించారు. దీంతో ఒమన్ కు విజయ్ వెళ్లిన తర్వాత.. రష్మిక వెళ్లినట్లు సమాచారం. మొత్తానికి ఇద్దరూ ఒకే చోట ఉన్నారని.. రిలేషన్ షిప్ లో ఉండడం పక్కా అని చెబుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్ డమ్ మూవీ చేస్తున్నారు. పాన్ ఇండియా హిట్ కొట్టాలని చూస్తున్నారు. ఆ తర్వాత రెండు సినిమాలను లైన్లో పెట్టేశారు. మరోవైపు, సికందర్ మూవీతో రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన రష్మిక.. ఇప్పుడు మరిన్ని చిత్రాలతో బిజీగా ఉన్నారు. మరి విజయ్, రష్మిక తన అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ కొడతారో వేచి చూడాలి.



# ఈ వారం 5 ఇండస్ట్రీల నుంచి 5 సినిమాలు..

సమ్మర్ మొదలైందంటే సినీ ఇండస్ట్రీకి పండగే. పిల్లలకు సెలవులుంటాయి కాబట్టి ఆడియన్స్ ఫ్యామిలీలతో సినిమాలకు వస్తారని భావిస్తూ తమ సినిమాలను రిలీజ్ చేస్తుంటారు దర్శకనిర్మాతలు. అయితే ప్రతీసారీ సమ్మర్ లో పెద్ద సినిమాలు ఎక్కువగా రిలీజవుతుంటాయి. ప్రతీ ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భారీ సినిమాలు పెద్ద మొత్తంలో రిలీజ్ అవడం లేదు. ఏప్రిల్ ఫస్ట్ వీక్ లో మొత్తం చిన్న సినిమాలే రిలీజయ్యాయి. గత వారం రిలీజుల్లో ఒక్క పెద్ద హీరో సినిమా కూడా లేదు. అయితే ఈ వారం ఆ లోటు తీరేలా పలు స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఐదు భాషల నుంచి ఐదు సినిమాలు ఏప్రిల్ 10న క్లాష్ అవుతున్నాయి. మరి ఆ సినిమాలేంటి? వాటికి సంబంధించిన వివరాలేంటో తెలుసుకుందాం. గుడ్ బ్యాడ్ అగ్లీ: అజిత్, త్రిష హీరోహీరోయిన్లుగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా ఆపదలో ఉన్న కొడుకుని సేవ్ చేయడానికి రిటైర్డ్ గ్యాంగ్‌స్టర్ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడనే పాయింట్ తో తెరకెక్కింది. యాక్షన్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా తెలుగులో కూడా రిలీజవుతోంది.బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా జాట్. రెజీనా, సయామీ ఖేర్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తీర ప్రాంతంలో ఉంటూ అక్కడి ప్రజల్ని శాసించే విలన్ కు హీరో ఎలా బుద్ధి చెప్పాడనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా కూడా తెలుగులో రిలీజ్ అవుతోంది. జాక్: టిల్లూ స్క్వేర్ బ్లాక్ బస్టర్ తర్వాత సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తోన్న సినిమా జాక్. ఏప్రిల్ 10వ తేదీన రిలీజ్ కానున్న ఈ సినిమాలో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తోంది.: యాంకర్ ప్రదీప్ హీరోగా చేస్తున్న రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. దీపిక పిల్లి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు నితిన్- భరత్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 11న ఈ సినిమా రిలీజ్ కానుంది. కౌసల్య తనయ రాఘవ: రాజేష్, శ్రావణి శెట్టి జంటగా స్వామి పట్నాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన కౌసల్య తనయ రాఘవ. ఏప్రిల్ 11న రిలీజ్ కానున్న ఈ సినిమా రాముడు, రావణుడు కాన్సెప్ట్ తో తెరకెక్కిందని సినిమాకు అదే మెయిన్ హైలైట్ గా నిలవనుందని యూనిట్ వర్గాలు ముందు నుంచి చెప్పుకొస్తున్నాయి. వీటితో పాటూ మలయాళంలో మమ్ముట్టి హీరోగా డినో డెన్నిస్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ బజూక ఏప్రిల్ 10న రిలీజ్ కానుండగా, గురుప్రీత్- గిప్పీ గ్రేవాల్ లీడ్ రోల్స్ లో రూపొందిన అకాల్ సినిమా ఏప్రిల్ 10వ వ తేదీన పంజాబీ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. బాలీవుడ్ నుంచి మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన పూలే సినిమా ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మరి ఇన్ని సినిమాల్లో బాక్సాఫీస్ వద్ద ఏయే సినిమాలు గట్టెక్కుతాయో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**